విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగననున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

సంపుటి : 03 | సంచిక : 145 | ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి | పేజీలు : 08, | వెల రూ. 2రూ/ | బుధవారం - 25 - డిసెంబర్- 2024

ఢిల్లీకి సీఎం చంద్రబాబు నాయుడు..

తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాయంత్రం ఢిల్లీలోని కీలక కార్యక్రమాలకు హాజరవడానికి వెళ్లనున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో జరిగే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. వాజ్‌పేయ్ రాజకీయ మార్గదర్శకత్వం, దేశభక్తి, వంటి అనేక సేవలను గుర్తు చేసుకునేందుకు ఈ వేడుక నిర్వహిస్తున్నారు.వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా ఆయనకు చంద్రబాబు నివాళులర్పించనున్నారు. ఆయన రాజకీయ ఆశయాలను కొనసాగించే క్రమంలో భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలను ఎలా పటిష్టం చేయాలనే అంశంపై చర్చలు జరగనున్నాయి. అయితే 1980 నుంచి 2004 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వాజ్‌పేయ్, ఆ సమయంలో బీజేపీని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారని చెప్పవచ్చు. ఆయన నాయకత్వంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

జగన్ ఆ నిధులను దారి మళ్లించారు.. మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన ఆరోపణలు

- గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని చెప్పారు.
- చెత్త పాలన జగన్‌ది అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.
- కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు.

పశ్చిమగోదావరి జిల్లా: చెత్తపై పన్ను వేసిన చెత్త పాలన జగన్‌ది అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

అల్లు అర్జున్-రేవంత్ రెడ్డి వ్యవహారంపై స్పందించిన తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై

- సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమన్న అన్నామలై
- రేవంత్ రెడ్డి మాటల్లో ఎక్కడా తటస్థత కనిపించడం లేదని విమర్శ
- సూపర్‌స్టార్‌గా అల్లు అర్జున్‌తో పోటీ పడేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా

ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

- మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు.
- తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ
- రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ

వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయంటూ విమర్శలు

వర్సిటీల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ

మంత్రి నారా లోకేశ్ కీలక సంస్కరణలకు కృషి

అమరావతి:గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా తయారైనట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు సందర్భాల్లో చెప్పారు. ఈ మేరకు అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు

గుప్తనిధుల పేరుతో నయా మోసం..

పురాతన ఆలయాలు, చారిత్రక నిర్మాణాలే లక్ష్యంగా కొందరు తవ్వకాలకు పాల్పడడం రోజూ చూస్తూనే ఉన్నాం.

గుప్తనిధుల కోసం పెట్టుబడి పెడితే 10 రెట్లు ఎక్కువ ఇస్తామంటూ ఆశజూపిన ముఠా

గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపే ముఠాలు పెరిగిపోతున్నాయి. పురాతన ఆలయాలు, చారిత్రక

జగన్ హయాంలో మరోస్కాం.. సంచలన విషయాలు బయటపెట్టిన రామ్మోహన్ నాయుడు

- తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు.
- రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు.
- కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు.

శ్రీకాకుళం: జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిగతా..2లో

తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం

దాదాపు 6 గంటల పాటు సాగిన సమావేశం

సమావేశం వివరాలను మీడియాకు వివరించిన బీఆర్ నాయుడు

తిరుమల అన్నమయ్య భవన్ లో 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. పాలకమండలి నిర్ణయాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు. సాధారణ భక్తులకు తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే పలు విదేశీ కంపెనీల డెమోలను పరిశీలి స్తున్నామని చెప్పారు. ఇవాళ కూడా రెండు

కల్లోల కాంగ్రెస్ పాలనలో.. ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు

రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి

అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు.

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం

భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ.. శ్యామ్ బెనెగల్: కేసీఆర్

- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపర్
- భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు.
- హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు
- 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది.

హైదరాబాద్: భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను

ఏపీ ప్రజలకు మరో గుడ్ న్యూస్

కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువెత్తాయి.

తాజాగా భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) రూ. 6100 కోట్ల

అమరావతి, డిసెంబర్ 24: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువెత్తాయి. తాజాగా భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) రూ. 6100 కోట్ల రూపాయిలతో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీతోపాటు మిగతా..2లో

ప్రయాణికులకు అలర్ట్.. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఆలస్యం..

కొంతమంది రైలు ఆలస్యానికి సంబంధించిన సమాచారం కోసం అధికారులను సంప్రదించారు.

రైలు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది.

సికింద్రాబాద్ కు చేరాల్సిన కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు ఇంకా రాలేదు. దీంతో ఈ ట్రెన్ కోసం చూస్తున్న ప్రయాణికులు అలాగే వేచి చూస్తున్నారు. మిగతా..2లో

భక్తులకు అలర్ట్... టీటీడీ కీలక నిర్ణయాలు

దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు

భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం

తిరుమల: తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి మిగతా..2లో

భక్తులకు అలర్ట్... టీటీడీ కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

గుప్తనిధుల పేరుతో నయా మోసం..

మొదటి పేజి తరువాయి

కొందరు తవ్వకాలకు పాల్పడడం రోజూ చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో కొందరు నేరస్థులు అతి తెలివిగా ప్రవర్తించడం చూస్తున్నాం. తాజాగా, ప్రకాశం జిల్లాలో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చింది. గుప్తనిధుల కోసం పెట్టుబడి పెడితే 10 రెట్లు ఎక్కువ ఇస్తామంటూ ఆశజూపిన ముఠా చివరకు.. రూ.6లక్షలు కాజేసింది. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గుప్త నిధుల కోసం గాలిస్తున్న ఓ ముఠా.. స్థానిక ప్రాంతానికి చెందిన సుబ్రమణ్యం అనే వ్యక్తిని కలిసింది. నల్లమలలో గుప్తనిధులు ఉన్నాయని చెప్పారు. అయితే వాటిని వెలికితీసేందుకు కొంచెం ఖర్చవుతుందని, పెట్టుబడి పెడితే గుప్తనిధులు సేకరించిన అనంతరం.. 10రెట్లు అధికంగా తిరిగి ఇస్తామని నమ్మించారు. పది రెట్ల నగదు అధికంగా ఇస్తామని చెప్పడంతో ఆశపడిన సుబ్రమణ్యం.. చివరకు వారికి రూ.6 లక్షలు సమర్పించుకున్నాడు. అయితే చివరకు తాను మోసపోయానని తెలుసుకున్న బాధితుడు.. పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 13 గంటల్లో కేసును ఛేదించారు. మార్కాపురంలో గుప్త నిధుల కోసం గాలిస్తున్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

ప్రయాణికులకు అలర్ట్.. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఆలస్యం..

మొదటి పేజి తరువాయి

అయితే ఈ ట్రైన్ ఆరు గంటల ఆలస్యంగా నడుస్తుందని అధికారులు తెలిపారు. ఈ రైలు తిరుపతి నుంచి సికింద్రాబాద్ మీదుగా ఆదిలాబాద్‌కి వెళ్లాల్సి ఉంది. రైల్వే ట్రాక్‌పై పలు మార్పుల కారణంగా రైలు ఆలస్యం అవుతుందని అధికారులు ప్రకటించారు. దీంతో ఈ ట్రైన్ కోసం వచ్చి టిక్కెట్లను తీసుకున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇతర ట్రైన్లు కూడా ఆలస్యం..

రైలు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రైలు ఆలస్యానికి సంబంధించిన సమాచారం కోసం అధికారులను సంప్రదించారు. అధికారులు ఈ ఆలస్యం గురించి వివరించారు. రైల్వే ట్రాక్ పనుల కారణంగా ప్రస్తుత సమయంలో పలు మార్పులు అవసరం అవుతున్నాయని చెప్పారు. అందువల్ల సమయానికి కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు రావడం కష్టం అయ్యిందన్నారు. అధికారులు ప్రస్తుత పరిస్థితిని చెక్ చేస్తూ, రైలు త్వరగా ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో రైల్వే అధికారులు ప్రస్తుత పరిస్థితిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఏర్పాట్లు చేస్తున్నారా

అయితే సికింద్రాబాద్‌లో ఈ ట్రైన్ ఆలస్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు ఏవైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారా అనే దానిపై సమాచారం లేదు. ఈ ట్రైన్ ఆలస్యం వల్ల ఇతర రైలు ప్రయాణాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నేడు రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులు ఆయా ట్రైన్ల సమయాలను క్రమం తప్పకుండా చూసుకుని ప్రయాణం చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

జగన్ హయాంలో మరోస్కాం.. సంచలన విషయాలు బయటపెట్టిన రామ్మోహన్ నాయుడు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో దిశా సమీక్షా సమావేశం ఇవాళ(మంగళవారం) నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు. జలజీవన్ మిషన్, హౌసింగ్ పథకాల్లో అధికారిక లెక్కలకు క్షేత్ర స్థాయి పనులకు పొంతన లేదన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అనేక అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. నాటి ప్రభుత్వ వైఫల్యాలు నేటికీ వెంటాడుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు. రాష్ట్రం, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉండటం ఏపీకి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. అటల్ బీహారీ వాజపేయి జయంతి కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. వాజ్‌పేయి మంచి సంస్కరణ వాది అని చెప్పారు. చంద్రబాబు, వాజపేయి కాంబినేషన్లో అనేక సంస్కరణలకు నాంది పలికారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

జగన్ ఆ నిధులను దారి మళ్లించారు.. మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన ఆరోపణలు

తాడేపల్లిగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 1. 67 లక్షలు విలువగల మినీ ట్రాక్టర్లను పంచాయతీలకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని చెప్పారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో జగన్ సంపద కేంద్రాలను మూసివేసి రాష్ట్రాన్ని 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌లో నిల్వ ఉన్న రూ. 2092 కోట్లను దారి మళ్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు.

రైతులకు అండగా ఉంటాం: మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ రైతు వ్యతిరేక పాలనకు నిరసనగా రైతులకు అండగా అందరం కలసి పోరాడామని తెలిపారు. తాడేపల్లి సీఎస్ఆర్ కళ్యాణమండపంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి 72 శాతం పూర్తి చేశామని గుర్తుచేశారు. రైతులకు హెక్టారుకు రూ. 25 వేలకు పెంచి అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. రైతులకు అన్నిరకాలుగా అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం

రేండు మూడు నెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలు చేస్తామని బీఆర్ నాయుడు వివరించారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఆ నిర్ణయాలు ఇవే... ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం టీటీడీ నిర్వహణలో ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి లేఖ పంపాలని నిర్ణయం. జాతీయ స్థాయి హోదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా సేవలు. టీటీడీ వైద్య విభాగంలో అవసరం మేరకు సిబ్బందిని నియమించుకోవాలని నిర్ణయం అన్నప్రసాదం విభాగంలో 258 మందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని నిర్ణయం ప్రముఖ బ్రాండెడ్ హోటళ్ల యాజమాన్యాలకు తిరుమలలో క్యాంటీన్ టెండర్లు టెండర్ నియమావళి మార్చి ప్రముఖ హోటళ్లకు కాంట్రాక్టు అప్పగించాలని నిర్ణయం భక్తుల ఆరోగ్య రీత్యా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రారంభం ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులతో నిత్యం తిరుమలలోని ప్రైవేటు హోటళ్లలో ఆహార పదార్థాల తనిఖీలు తిరుపతిలోని కంచి కామకోఠి పీఠం వారి సంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యా దాన ట్రస్టు ద్వారా రూ.2 కోట్ల నిధుల మంజూరుకు నిర్ణయం 6 టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణానికి రూ.3.36 కోట్ల నిధులు మంజూరు ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సేవలను ఉపయోగించుకోవాలని, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం ముంబయిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మాణానికి కేటాయించిన స్థలం లీజు ధర రూ.20 కోట్ల నుంచి తగ్గించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపాలని నిర్ణయం

ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

మొదటి పేజి తరువాయి

ఖమ్మం: తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. ఇవాళ(మంగళవారం) ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ సచివాలయంలో అధికారులతో కీలక భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టోల్ ఫ్రీ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెబ్ సైట్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్టీల్, సిమెంట్, ఇసుకపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇళు ఇవ్వాలనే చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పేదవాడు అయితే పింక్ షర్ట్ వేసుకున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకంగా ఉండేందుకు విజిలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ.. శ్యామ్ బెనెగల్: కేసీఆం

మొదటి పేజి తరువాయి



భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. 1934 డిసెంబర్ 14న హైదరాబాద్‌లో జన్మించిన శ్యామ్ బెనెగల్ కొంకణీ మాట్లాడే చిత్రపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. కర్ణాటకకు చెందిన శ్యామ్ బెనెగల్ తండ్రి శ్రీధర్ బీ బెనెగల్ ఫొటోగ్రాఫర్ కావడంతో కెమెరా పట్ల శ్యామ్‌కు చిన్నప్పటి నుంచే ఆసక్తి ఏర్పడింది. తన 12వ ఏట తన తండ్రి బహుమతిగా ఇచ్చిన కెమెరాతో శ్యామ్ బెనెగల్ తన మొదటి చిత్రాన్ని తీశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన హైదరాబాద్ ఫిల్మ్ సొసైటీని స్థాపించి తన సినీ ప్రయాణానికి బాటలు వేసుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అంకుర్, మంథన్, మండి, నేతాజీ సుభాష్ చంద్ర బోస్: ది ఫర్‌గాటెన్ హీరో, జుబేదా, వల్ డన్ అబ్బా వంటివి అంతర్జాతీయంగా పేరు గడించాయి. ఆయన దర్శకత్వం వహించిన అనేక చిత్రాలు జాతీయ అవార్డులను గెలుచుకున్నాయి. తన 90వ జన్మదినానికి ముందు బెనెగల్ మాట్లాడుతూ తాను మూడు, నాలుగు ప్రాజెక్టులపై చర్చలు జరుపుతున్నానని చెప్పడం విశేషం.

ఏపీ ప్రజలకు మరో గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు మంగళవారం జరిగిన బోర్డ్ మీటింగ్‌లో తీర్మానం చేసినట్లు భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది. ఈ తీర్మానంపై నేషనల్ స్టాక్ ఎక్సేంజ్, బాంబే స్టాక్ ఎక్సేంజ్‌కు సైతం బీపీసీఎల్ లేఖ రాసింది.

ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఎఫెక్ట్.. ఇడుపులపాయకు జగన్

ఆంధ్రప్రదేశ్‌లోని ఈస్ట్ కోస్ట్‌లో ఈ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా బీపీసీఎల్ వివరించింది. అలాగే ప్రీ ప్రాజెక్టు కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు పేర్కొంది. అందులోభాగంగా ప్రాథమిక అధ్యయనం, భూమి గుర్తింపు, సేకరణ, ఫీజుబులిటి రిపోర్టు, పర్యావరణ ప్రభావం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని పనులు చేపడుతున్నామని బీపీసీఎల్ వివరణ ఇచ్చింది. ఇక ఇంజనీరింగ్ ప్యాకేజితోపాటు డిజైన్లు సైతం పరిశీలిస్తున్నామని భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకొంది. అందులోభాగంగా సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకొంటున్నాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాది కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లిన విషయం విధితమే. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టాడు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతోన్నాయి.

ప్రస్తుత పరిస్థితుల్లో సిసి కెమేరాల పాత్ర కీలకం

జిల్లా ఎస్పీ పి.జగదీష్

పెద్దవడగూరు మండల కేంద్రంలో నూతనంగా అమర్చిన సిసికెమేరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ

అనంతపురం జిల్లా, : ప్రస్తుత పరిస్థితుల్లో సిసి కెమేరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిసికెమేరాలు బాగా దోహదపడుతాయన్నారు. పెద్దవడగూరు మండల కేంద్రంలో నూతనంగా అమర్చిన సిసికెమేరాలను ఈరోజు జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం... పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను, కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక నిఘా వేసి ఎలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పల్లెనిద్రలు నిర్వహించడం, తరుచూ గ్రామాలను సందర్శించి తాజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేసి నియంత్రించాలని సూచించారు. హైకోర్టు సూచనల నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన చేశారు. మట్కా, పేకాటల కట్టడికి కృషి చేయాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాదకబాధకాలపై ఆరా తీశారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులపై దృష్టి పెట్టాలి. సమస్యలు సృష్టించే వారి పట్ల నిఘా పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలలో తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

అల్లు అర్జున్-రేవంత్ రెడ్డి వ్యవహారంపై స్పందించిన తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ... సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమన్నారు. అయితే చట్టం అందరికీ సమానంగా ఉండాలన్నారు. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌పై సీఎం మాట్లాడిన తీరును తప్పుబట్టారు. ఆయన మాటల్లో ఎక్కడా తటస్థత కనిపించలేదని విమర్శించారు. తెలంగాణలో సూపర్‌స్టార్ ఎవరనే విషయంలో అల్లు అర్జున్‌తో రేవంత్ రెడ్డి పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కూడా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ప్రధాన నటుడు ఆయనేనని చురక అంటించారు. సంధ్య థియేటర్ ఘటన రాజకీయ రంగు పులుముకుందని, ఒకరిని బలిపశువును చేయడం, వేధించడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం పట్ల అన్నామలై హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ప్రతి దానిని రాజకీయం చేయాలని భావిస్తాయని విమర్శించారు. 140 కోట్ల మంది భారత ప్రజలకు ఆయన అధినేత అని, అలాంటి వ్యక్తి శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. గత ఏడాది కూడా ఆయన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు.

కల్లోల కాంగ్రెస్ పాలనలో.. ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు

రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు అందరికీ ముఖ్య గమనిక

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, డిసెంబర్ 23.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం మరో ఏడు రోజుల్లో ముగియనుంది. ఇప్పటికీ కూడా గతంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వాళ్లు ఇంకా చాలామంది వాటిని రెన్యువల్ చేసుకోలేదు. కావున మీరందరూ కూడా ఇంకా సభ్యత్వం రెన్యువల్ చేసుకోని వాళ్ళను గుర్తించి వారికి సభ్యత్వం రెన్యువల్ చేసుకునేలా చూడాలని కోరుచున్నాము.క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు అందరూ కూడా మీ యొక్క టెలిగ్రామ్ బాట్ (మై టీడీపీ) నందు సభ్యత్వ నమోదు కోసం అనే ఆప్షన్ కింద పార్టీ సభ్యత్వం రెన్యువల్ పెండింగ్ వివరాలు నమోదు కోసం మీద క్లిక్ చేసిన తరువాత రెన్యువల్ పెండింగ్ ఆప్షన్ మీద క్లిక్ చేసి మీ యొక్క బూత్ నంబరును ఎంచుకున్న తరువాత ఇంకా సభ్యత్వం రెన్యువల్ చేసుకోని వాళ్ళ లిస్టు అక్కడ చూపిస్తుంది. వారి అందరికీ సభ్యత్వం రెన్యువల్ చేయాలని మాచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోరుకుంటుంది.

పాముకాటు బాధితుడికి రూ.50 వేల చెక్కు అందజేత

జన సముద్రం న్యూస్ విజయపురిసౌత్. డిసెంబర్ 24.

మాచర్ల మండలం నాగులవరం గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై చికిత్స పొందిన జక్కల అచ్చయ్య కు మాచర్ల టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆదేశాలతో 50 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు.గత రెండు నెలల క్రితం జక్కల అచ్చయ్య అడవిలో జీవాలు కాసే సమయంలో పాము కాటు వేసింది.దీనితో అచ్చయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో నరసరావుపేట లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో బాధితుడికి చికిత్స అందించారు.అప్పట్లో ఈ సంఘటన ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ఎమ్మెల్యే చొరవతో రూ.50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ పొందినట్లు బాధితుడు అచ్చయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు శ్రీరామమూర్తి,శివ నాగు,శివ తదితరులు పాల్గొన్నారు.

స్టార్టర్ ను ఎత్తుకెళ్లిన దుండగులు

అగలి మండల ప్రతినిధి జన సముద్రం దినపత్రిక డిసెంబర్ 24,మండల పరిధిలోని రావుడి పంచాయితీ ఆలూడి గ్రామ పొలిమేరలో రావుడి బండ రోడ్డు నందు పక్కనే హిమంత్ రాజు కు చెందిన భూమిలో బోరు బావి కి సంబంధించిన స్టార్టర్ ను సోమవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారని పొలం యజమాని హిమంత్ రాజు తెలిపాడు ,అతను సోమవారం పొలం పనులు ముగించుకొని ఇంటికి వెళ్లి మరుసటి రోజు ఉదయానే పొలం దగ్గరకు చేరుకున్నప్పుడు బోరు బావికి సంబంధించిన స్టార్టర్ ను దొంగలు ఎత్తుకుపోయారని చుట్టు పక్కల వారిని విచారించగా ఎవరు మాకు తెలియదని చెప్పారని తెలిపాడు తాను అప్పు చేసి బోర్ వేయించానని ఇప్పుడు దొంగలు స్టార్టర్ ను దొంగతనం చేశారని వాపోయాడు ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశానని వెంటనే దొంగలను పట్టుకుని తన స్టాటర్ తనకు ఇప్పించాలని కోరాడు,

సిపిఐ పార్టీ కి భారత గడ్డపై వందేళ్లు

పేదల అండ ఎర్ర జెండా డిసెంబర్ 26న జరిగే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ శ్రేణులకు పిలుపు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 24, పల్నాడు జిల్లా.నర్సరావుపేట సిపిఐ కార్యాలయంలో డిసెంబర్ 26వ తేదీన జరిగే ర్యాలీలో సిపిఐ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీకి డిసెంబర్ 26వ తేదీ న100వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా వాడవాడలా ఘనంగా జెండాలు ఘనంగా జెండాలు ఎగరేయాలని ఆయన అన్నారు భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని పోరాటాలు చేసినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అనేక త్యాగాలు పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని కేరళలో జరిగిన పోరాటాలు, పశ్చిమ బెంగాల్లో జరిగిన పోరాటాలు, తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం, భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం ముందుండి పోరాడిన జండా ఎర్రజెండా అని ఆయన అన్నారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు ఎస్కే చిన్న జాను సైదా తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ సైబర్ సెక్యూరిటీ రంగంలో సత్తా చాటిన తెలుగు యువకుడు బొల్లా బాల అచ్చుత శ్రీపాదు

ప్రఖ్యాత స్టేట్ స్ట్రీట్ కంపెనీ బిజినెస్ డైరెక్టర్ గా,వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు

జనసముద్రం న్యూస్, విజయపురిసౌత్ , డిసెంబర్ 24. పల్నాడు జిల్లా లోని మాచర్ల మండలం నాగార్జునసాగర్ కు చెందిన బొల్లా బాల అచ్చుత శ్రీపాదు అమెరికాలోని సైబర్ సెక్యూరిటీ రంగంలో విశేష ప్రతిభ కనబరచి ప్రముఖ కంపెనీల నుంచి ప్రశంసలు పొందుతున్నారు.బాల అచ్చుత శ్రీపాదు ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ టెక్నాలజీలలో,ఆధునిక నియంత్రణా పద్ధతుల ద్వారా కనిపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం ప్రముఖ కంపెనీలడేటా భద్రతను పెంపొందించడంలో కీలకంగా మారింది.కస్టమర్ డేటా ప్రైవసీ, నియంత్రణలలో ఆయన కృషి ప్రముఖ రంగాలకు ఒక ఆదర్శంగా నిలిచింది.అగ్ర రాజ్యంలో తెలుగు యువకుడు టెక్నాలజీ లో సత్తా చాటుతుండటంతో నాగార్జునసాగర్ లోని స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.బాల అచ్చుత శ్రీపాదు 2013 లో గుంటూరు లోని విజ్ఞాన్ యూనివర్సిటీ లో ఇంజినీరింగ్ పూర్తి చేసి,2017 లో అమెరికాలోని న్యూయార్క్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సైబర్ సెక్యూరిటీ లో ఎంఎస్ పూర్తి చేశాడు.అంచలంచలుగా అచ్చుత శ్రీపాదు యూఎస్ లోని ప్రఖ్యాత స్టేట్ స్ట్రీట్ కంపెనీ బిజినెస్ డైరెక్టర్ గా,వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు.గ్రామీణ స్థాయి రైతు కుటుంబం నుంచి అగ్రరాజ్యంలోని సైబర్ సెక్యూరిటీ రంగంలో విశేష సేవలందించి ఆయా కంపెనీల నుంచి మంచి గుర్తింపు పొందిన బాల అచ్చుత శ్రీపాదు పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి బాల అచ్చుత శ్రీపాదు పలు సేవా కార్యక్ర మాలు..విజయపురిసౌత్ లోని బొల్లా వెంకటేశ్వర్లు,కమలమ్మ దంపతుల రెండవ కుమా రుడు బొల్లా బాల అచ్చుత శ్రీపాదు. అచ్చుత శ్రీపాదు ఆధ్వర్యంలో సాగర్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.టీసీఎస్ కంపెనీ ద్వారా స్థానిక మత్యకారుల కాలనీ లో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.అలాగే దేశవరపు క్యాంపు తండా లో వాటర్ ట్యాంక్ లను ఏర్పాటుచేసి గిరిజనులకు తాగునీటి సౌకర్యం కల్పించారు.అనుపులోని ప్రముఖ రంగనాయకుల స్వామి దేవస్థానం అభివృద్ధికి 10 లక్షల రూపాయలను బాల అచ్చుత శ్రీపాదు విరాళంగా అందించారు.

ఆత్మీయసమ్మేళనాలు, విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సోపానాలు

జన సముద్రం న్యూస్,24 డిసెంబర్,అనంతపురం.వయోభారంతో విశ్రాంత ఉద్యోగులు ఒంటరి పక్షులై నాలుగు గోడల మధ్య నిరాశతో అనారోగ్యంతో బ్రతుకు వెళ్లదీస్తున్నటువంటి వారు ఎందరో ఉన్నారు, వారిని పలకరించే వ్యక్తులు కరువై, జీవితంలో ఆయన మిగిల్చుకున్న అనేక జ్ఞాపకాలను పంచుకునే వ్యక్తులు లేక మానసిక ఆవేదనతో క్షీణిస్తున్న వాళ్ళు ఎందరో ఉన్నారనీ ఆర్టీసీ సీనియర్ విశ్రాంత ఉద్యోగులు యస్.సుధీర్ తెలిపారు. స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో నేడు జరిగిన ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమ్మేళనంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులు టి.శివప్రసాద్ , ఎస్ ఏ రహీం, బి.నారాయణస్వామి ,బి.విజయకుమార్ , బి. బాలయ్య, కె . అల్తాఫ్, బి.బాలచంద్ర , కె.ఓబులరెడ్డి, యస్ .రామిరెడ్డి మాట్లాడుతూ వృద్ధుల మనే భావన మరిచిపోయి అనేక ఆత్మీయ సమ్మేళనాల్లో అందరిలో కలిసి జీవిస్తున్నప్పుడే ఆరోగ్యం మరింత కుదుటపడి ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించే అవకాశాలు ఉంటాయని శాస్త్రవేత్తల పరిశోధనలు నిరూపిస్తున్నాయని అన్నారు. కావున విశ్రాంత ఉద్యోగులు తరచూ ఆత్మీయ సమ్మేళనంలో కలవాలని అందరిలో ఒకరై జీవించాలని పిలుపునిచ్చారు.త్వరలో మహా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో టి.వి. రెడ్డి,బి సీతారాం, ఏ.నరేందర్ రెడ్డి, జీవి. రమేష్ ,ఎన్. కంబయ్య, వీ. నరసింహారెడ్డి, బి. ప్రభాకర్, పి. హనుమేష్, ఎన్. ఆనంద్, కే. వెంకటేశులు, బి. నారాయణప్ప, పివి. రమణ, బి. వీరన్న, ఎం. గుండప్ప, కే. సుధాకర్ బాబు, కేబి. గోవిందు, విసి.మునిస్వామి, కె. చంద్రశేఖర్, ఆర్. సూర్యారావు, ప్రభాకర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలనాడు జూనియర్ కాలేజీ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 24.నేడు స్థానిక పలనాడు జూనియర్ కళాశాల యందు సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగని, ప్రేమ, త్యాగానికి మరో రూపమే క్రీస్తు అని ఫాస్టర్ టైటిస్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల పట్ల, సమాజం పట్ల, ప్రేమతో తమ జీవితాన్ని గడపాలని కళాశాల కరస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి అభిలాషించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషంగా ఈ క్రిస్టమస్ గడపాలని ప్రిన్సిపల్ శివ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, సునీల్ కుమార్, రబ్బాని, లోకనాథ్, రాజశేఖర్ తో పాటుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. క్రిస్టమస్ వేడుకల భాగంగా కేకు కట్ చేశారు. విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.

శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు.

రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ ,24 స్థానిక శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను కడప డివిజన్ ఎ.జి.యం డి.రమణయ్య ఆదేశాలతో ప్రాంతీయసంచాలకులు పి.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు.శాంటా క్లాస్,ఏంజిల్స్ వేషధారణలతో శ్రీచై తన్య సి.బి.ఎస్.సి పాఠశాల ప్రాంగ ణమంతా ఆహ్లాదకరంగా మారింది. క్రీస్తుస్తోత్రంతో కార్యక్ర మాన్ని ప్రారం భించిన అనంతరం యేసుజన నం అనే నాటకాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.ప్రాం తీయసం చాల కులు పి.మహ బూబ్ బాషా చేతులమీదుగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు.ఈసంద ర్భంగా ఆయన క్రిస్మస్ విశేషాన్ని పిల్లలకు వివరిస్తూ ప్రపంచ వ్యాప్తం గా అత్యంతవేడుకగా జరుపుకునే ఏకైకపండుగ ఇదేనన్నారు. అంద రినీ ప్రేమించడమే యేసు సందేశ మని ఒక పశువుల పాకలో మేరీ మాత డిసెం బర్ 24 అర్ధరాత్రి ఏసుకు జన్మనిచ్చిం దన్నారు.ఈ వేడు కల్లో కో-ఆర్డినేటర్ కుటుం బరావు ప్రిన్సి పాల్స్ వి.శివార్జున రెడ్డి,కళాభారతి,కె. నాగనరేం ద్ర,జి.సుబ్బో జి కె.రాధిక వైస్ ప్రిన్సి పాల్ కె.జీవానందం డీన్లు,అల్లా బక్షు,పి.ప్రసాద్,సురెష్ కిరణ్,శివ ప్రసాద్,నర్సింహులు రెడ్డిశేఖర్ ఇన్చార్జిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు కోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ అద్భుత అన్నదానం వస్త్ర దానం లీడర్ కె. జ్యోతి ఆధ్వర్యంలో



కాశీనగరం అప్పారావు సర్కిల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం, రైల్వే కోడూరు మండలం రైల్వే కోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ (బృందం) గ్రూపు లీడర్ కె జ్యోతి ఆధ్వర్యంలో 25 12 2024న సదరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం)నందు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైల్వే కోడూరు పట్టణం గోకుల నందన కోలాటం గ్రూప్ (బృందం) తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందించిన పారితోషికం ద్వారా ఒకరోజు అన్నదానం కొరకు జీవనజ్యోతి ఆనంద నిలయం సంప్రదించి 25. 12. 2024న ప్రత్యేకమైన అద్భుత అన్నదానం జరిపించుట నిశ్చయించడం అయినది అందులకు గాను జనరల్ ఫ్యాన్సీ స్టోర్ ద్వారా 7000 ఏడు వేల రూపాయలకు నిత్యవసర సరుకులను అందించి గొప్ప దాతృ హృదయం చాటుకున్నారు రైల్వే కోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ (బృందం) నకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా రైల్వే కోడూరు గోకులనందన కోలాట గ్రూప్ (బృందం) వారికి నిండుగా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ద్వారా ఆకలి తీర్చుకో బోతున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా ముక్కోటి దేవతలు ఆశీర్వాదాల ద్వారా కోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ వారికి ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు ప్రత్యేకంగా అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుకోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ (బృందం) దినదినాభివృద్ధి చెందుతూ ప్రపంచ రికార్డు సాధించాలని రాష్ట్రస్థాయిలోనూ జాతీయస్థాయిలోనూ ప్రపంచస్థాయిలోనూ కోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ బృందం వారికి ప్రత్యేక గుర్తింపు అందాలని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నకు అండగా నిలవాలని ముక్కోటి దేవతల ఆశీస్సులు రైల్వే కోడూరు గోకుల నందన కోలాటం గ్రూప్ బృందం నకు సంపూర్ణంగా ఉండాలని ప్రత్యేకమైన అభినందనల ద్వారా తెలిపారు

పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

డిమాండ్ చేస్తున్న జివియంసి పారిశుధ్య కార్మికులు

జనసముద్రం న్యూస్, గాజువాక,విశాఖపట్నం,డిసెంబర్24, గత సం,.2023 డిసెంబర్ 26 తేది న రాష్ట్రవ్యాప్తంగా చేసిన సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం ఒప్పుకున్న, ఒప్పందాలు రాతపూర్వకముగా ఇచ్చిన హామీలు అమలు కాలేనందున ఈనెల డిసెంబర్ 26న గురువారం ఉదయం 10: 30గం,. జివిఎంసి గాజువాక జోనల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు, జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ తెలియ జేసింది. ముఖ్య కార్యకర్తల సమావేశం, పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం 74వ వార్డు ఆఫీసు వద్ద నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమం జయ ప్రదం చేయండి అని కార్మికులకు జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజు వాక జోన్ కమిటీ జనరల్ సెక్రెటరీ గొలగాని అప్పారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్ల రాము, కొండమ్మ, వరహాలమ్మ, సంతోష్, రామారావు, పాల్గొన్నారు.

శ్రీ రిషి ఈ ఎం యు పి స్కూల్ క్రిస్మస్ ముందస్తు వేడుకలను కరస్పాండెంట్ యువరాజ

కాశీ నగరం అప్పారావు సర్కిల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం శ్రీ రిషి ఈఎంయుపి స్కూల్ కరస్పాండెంట్ యువరాజ్‌మాట్లాడుతూ క్రిస్మస్ చాలా రోజుల ముందే పండుగ సందడి మొదలవుతుందని దీనికోసం క్రైస్తవులు తమ ఇళ్ళను చర్చలను అందంగా అలంకరిస్తారని ఆయన తెలియజేయడం జరిగినది పెద్దపెద్ద నక్షత్రాలు తయారుచేసి ఇంటిపై వేలాడదీస్తారు అలాగే క్రిస్మస్ ట్రీస్ ఏర్పాటు చేస్తారు క్రిస్మస్ గురించి వివరంగా వివరించడం జరిగినది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను మా పాఠశాల యందు ఎంతో ఘనముగా నిర్వహిస్తాము అలాగే క్రిస్మస్ రోజున జరుపుకునేటటువంటి అందరు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలియజేయడం జరుగుతుంది క్రిస్మస్ ముందు రోజున రాత్రి శాంతా క్లాస్ ఆకాశము నుంచి ధ్రువపు జింక అలాగే బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని నమ్ముతారు అందుకోసం పిల్లలు తమ మేజోళ్లను వేలాడ తీస్తారు శాంతా క్లాస్ వాటిలో బహుమతులను వేసి వెళ్తాడని యేసు పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగని ఎంతో పవిత్రంగా భావిస్తారు జీసస్ జన్మదినం నేటి 2007 ల దాటి కరుణామయుడు గాను దయామయుడు గాను క్రైస్తవుల ఆవాదనలను అందుకుంటున్నాడు

ప్రజలందరూ క్రిస్మస్ పండుగను డిసెంబర్ 25వ తేదీన జరుపుకుంటారని ఆమె తెలియజేయడం జరిగినది అలాగే మేరీ మాత గురించి కూడా వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఎంతో ఆనంద ఉత్సాహాలతో పాల్గొనడం జరిగినది

అధికారంలోకి వచ్చిన ఆర్నెళ్లకే విద్యుత్ చార్జీల బాదుడు

రాష్ట్ర ప్రజలపై రూ 16 వేల కోట్లకు పైగా భారం మోపిన కూటమి సర్కారు

ఎన్నికలలో విద్యుత్ చార్జీలు, ధరలు పెంచమని హామీలు ఇచ్చి, నేడు మాటమీద నిలబడని చంద్రబాబు

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

ఎస్ సి, ఎస్ టి లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొనసాగించాలి

కరెంట్ చార్జీల బాదుడుపై ప్రజల పక్షాన వైఎస్ఆర్ సిపి పోరుబాట

27న రాయచోటిలో ఏపిఎస్ పి డిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం వద్ద ప్రజల తరపున నిరసన

రాయచోటిలో జరిగిన మీడియా సమావేశంలోవైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,24ఐదేళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచమని పదే పదే చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ చార్జీలు పెంచారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల రూపంలో షాక్ ఇస్తోందన్నారు. ఆర్నెల్లకే రాష్ట్ర ప్రజలపై రూ.16 వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీల భారాన్ని మోపారన్నారు. డిసెంబర్ నెల నుండి వస్తున్న కరెంట్ బిల్లులు ప్రజల నడ్డి విరిచేలా ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. ఇదే సమయంలో విద్యుత్ బిల్లులు సైతం తడిసి మోపెడు అవుతున్నాయన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులను ఎలా చెల్లించాలో తెలియక, సకాలంలో చెల్లించలేక ప్రజలు అవస్థలు పడుతున్నా కూటమి ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా మిన్నకుండి పోతోందన్నారు.ప్రతి నెలా సర్దుపోటు...ఇంధన సర్దుబాటు చార్జీలు (ఎఫ్ పి పి సి ఏ) పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజల నుంచి వసూళ్లను ప్రారంభించిందన్నారు. ప్రతి యూనిట్ కు 61 పైసలు చొప్పున అదనపు భారాన్ని మోపుతోందన్నారు. 2022 ఏప్రిల్ లో వాడిన విద్యుత్ యూనిట్లకు సంబంధించి ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో అదనపు భారాన్ని వేస్తున్నారన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి 2026 జనవరి వరకు అమలు కానున్న ఈ అదనపు భారంతో ప్రజల నెత్తిన విద్యుత్ షాక్ తగిలేలా ప్రభుత్వం చర్యలకు దిగిందన్నారు. ఈ అదనపు భారం గృహ, వాణిజ్య సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దాదాపు ప్రతి సర్వీసుకు రూ 30 నుంచి రూ 500 వరకు అదనంగా భారం పడుతోందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీని విస్మరించిన చంద్రబాబు... తాము అధికారంలోకి వస్తే ఐదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి మాట తప్పి ప్రజల నడ్డి విరుస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. అవసరమైతే చార్జీలను తగ్గిస్తామంటూ బూటకపు హామీలను ఇచ్చారన్నారు.వినియోగదారులే విద్యుత్తు ను అమ్మేలా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలికిన విషయాన్ని గుర్తు చేశారు. అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలతో ఓట్లెయించుకుని ప్రజలను బాధేస్తున్నారన్నారు. ప్రజలకు పథకాలు ఏమీ ఇవ్వకపోగా, ప్రజలనుంచే వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన షూరిటీ అంతా బోగస్ అని, బాదుడు మాత్రం గ్యారెంటీ గా ఉందన్నారు. ప్రభుత్వమే భరించాలి...సర్దుబాటు చార్జీల పేరిట ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలతో సామాన్యుడి జీవనం కష్టంగా మారిందన్నారు. వంట నూనెలు, పప్పు దినుసులు, ఉల్లి, వెల్లుల్లి,కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సక్రమంగా పంటలు పండక, పనులు లేక ప్రజలు చాలా కష్టాలలో ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండగా 1999 లో తెచ్చిన విద్యుత్ సంస్కరణలపై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి , వామపక్షాలు మొట్టమొదటగా విద్యుత్ ఛార్జీలపై ఆందోళనలు చేపట్టారన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లో ఆందోళన కారులపై అన్యాయంగా అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కాల్పులు జరిపి ముగ్గురు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న విషయాన్ని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు. 2024 ఎన్నికల సమయంలో అనేక బహిరంగ సభలలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచమని, నాణ్యమైన విద్యుత్ నే అందిస్తామని, పవర్ కట్ లు లేకుండా చేస్తాము..విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని పదే పదే చెప్పారన్నారు.ఎన్నికల హామీ మేరకు కరెంట్ చార్జీల పెంపును చంద్రబాబు నిలుపుదల చేయాలన్నారు. నవంబర్ డిసెంబర్ మాసాల మధ్య విద్యుత్ బిల్లులను పరిశీలిస్తే ఇరవై శాతానికి పైగా చార్జీలు పెరిగినట్లు స్పష్టమవుతోందన్నారు.అలాగే తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన16 వేల కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలని

శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ఎస్ సి, ఎస్ టి లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను కొనసాగించాలి. ఎస్ సి, ఎస్ టి లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను కొనసాగించాలన్నారు. ఎస్ సి, ఎస్ టి ప్రాంతాలలో బలవంతంగా విద్యుత్ చార్జీల వసూళ్లకుపాల్పడుతున్నారన్నారు. ఎస్ సి, ఎస్ టి లపై మీకిదేనా ప్రేమ అని కూటమి ప్రభుత్వ పెద్దలను ఆయన ప్రశ్నించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ నుఅందించారన్నారు. జగన్ హయాంలో రైతులకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని రూ 2 వేల కోట్లకు పైగా నిధులతో డెడికేటెడ్ లైన్లు ఏర్పాటు, ట్రాన్స్ ఫార్మర్లను అందించి నాణ్యమైన విద్యుత్ ను అందించారని ఆయన గుర్తు చేశారు.ఒక్క రాయచోటి నియోజక వర్గంలోనే 6 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను అందించామని, ఇప్పుడు అరకొరగా అందిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. జగన్ ను మ్యానిఫెస్టో సీఎం అంటున్నారు... ఎన్నికల సమయంలోనూ, మ్యానిఫెస్టో లోనూ చెప్పిన హామీలన్నింటినీ అమలు చేసినందున జగన్ ను మ్యానిఫెస్టో సీఎం అని అంటున్నార న్నారు. జగన్ హయాంలో చెప్పినవి,చెప్పని హామీలను సైతం అమలు పరచి, మాటనిల బెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో పెన్షన్లు పెంపు తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయక ప్రజలను మోసగిస్తోందన్నారు.అంబేద్కర్ ను అమిత్ షా విమర్శించినా టిడిపి నేతలు నోరుమెదపడం లేదు... కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ ను విమర్శించినా టి డి పి నేతలు ఎందుకు నోరుమెదపడం లేదని ఆయన ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న కూటమి పార్టీలు ఒక గొప్ప వ్యక్తిని విమర్శిస్తుంటేఈ విషయంపై ఎందుకు వారిని వివరణ ఆడిగేందుకు జంకుతున్నారన్నారు.వీళ్ళ పదవుల కోసం దేశాన్ని, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారన్నారు.విపరీతమైన దోపిడీకి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం... రాష్ట్రం కష్టాలలో ఉంది.. బడ్జెట్ చూస్తుంటే భయం వేస్తోంది.. ప్రజలకు ఇవ్వలనుకున్నా.. కానీ ఇవ్వలేకున్నా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ చెప్తూవున్నారన్నారు.ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో భోజ నాలకు రూ 2 కోట్లను ఖర్చుపెట్టినట్లు చెపుతూ విపరీతంగా దోపిడీకి పాల్పడుతున్నార న్నారు.ఒక్క భోజనం విలువ (రూ 3200/) మూడు వేల రెండు వందల రూపాయలా అని ఆయన ప్రశించారు.వరదల సమయంలో అందులో రూ 600 కోట్లు అవినీతి, పులిహోరకు రూ 350 కోట్లు, క్యాండీల్స్ కు రూ25కోట్లు, అగ్గిపెట్టెలకు రూ 20 కోట్లు ఖర్చులు చూపించి భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆయన ధ్వజమెత్తారు. అన్యాయాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ,భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.ప్రజా స్వామ్యంలో ప్రజల మద్దతు కూడకట్టాలన్నారు.మిడిసిపాటు పడేవారు కాలగర్భంలో కలిసి పోయారన్న విషయాన్ని వారు గుర్తెరగాలన్నారు.విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్ఆర్ సిపి పోరుబాటను విజయవంతం చేయాలి...విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం విరమించాలన్న డిమాండ్ తో ఈ నెల 27 న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైఎస్ఆర్ సిపి పోరుబాటను విజయవంతం చేయాలని ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైఎస్ఆర్ సిపి నాయకులతో కలసి విద్యుత్ ఛార్జీల పెంపుపై వైఎస్ఆర్ సిపి పోరుబాట పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 27 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు రాయచోటిలోని ఏపిఎస్ పి డి సి ఎల్ ఎస్ ఈ కార్యాలయం వద్ద ప్రజల తరపున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయచోటి పట్టణంలోని ఎస్ ఎన్ కాలనీ వైఎస్ఆర్ సిపి కార్యాలయం నుంచి ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి కరెంట్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ అధికారులుకు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమాన్ని నియోజక వర్గంలోని ప్రజలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్,కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాదక్ అలీ,రియాజుర్ రెహమాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీ ఖాన్,జి ఎం డి ఇర్షాద్, అబుజర్, నవాజ్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

అస్సాగో బాధితులకు నోటీసులు

బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటూ ఆవేదన

గోకవరం. జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24.మండలంలోని గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో అస్సాగో బాధితులకు మంగళవారం పోలీసులు నోటీసులు అందజేశారు. దీనిపై బాధితులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. తమ సమస్య పరిష్కారం కోరుతూ, తాము చేస్తున్న శాంతియుత నిరసనలకు ప్రభుత్వం స్పందించకపోగా, బాధితులపై అక్రమ కేసులు బనయిస్తున్నారంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. పోలీసులు వైఖరి మార్చుకోవాలని బాధితులు కోరుతున్నారు. తమ గ్రామంలో ఇబ్బందులు పడుతున్న ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న వారికి నోటీసులు ఇవ్వడం పట్ల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 28వ తేదీన తలపెట్టిన అఖిలపక్ష సమావేశానికి అడ్డుకట్ట వేసే విధంగా నోటీసులు ఇవ్వడాన్ని గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. అయితే తమపై ఎన్ని కేసులు బనాయించినా తమ గ్రామాలకు న్యాయం జరిగే వరకూ, కంపెనీని ఇక్కడ నుండి తరలించే వరకు వివిధ రూపాల్లో తమ నిరసనను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

క్రీస్తు జననం మానవాళికి శుభకరం

- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,24ఐ

క్రీస్తు జననం మానవాళికి శుభకరమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ప్రేమ, శాంతి, సంతోషాలుకు ప్రతీక క్రిస్మస్ అని పేర్కొన్నారు.క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలని కోరారు.నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలును తెలిపారు

ప్రత్యేక అలంకరణతో నిత్య సహాయ మాత దేవాలయం

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 24.

డిసెంబర్ మాసంలో 25న జరగనున్న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పలు క్రైస్తవ దేవాలయాలు ప్రత్యేక అలంకరణతో తీర్చబడ్డాయి. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లోని మత పెద్దలు సంఘ కాపర్లు ఒకరోజు ముందుగానే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక భక్తి శ్రద్ధలతో దేవుని ఆరాధించటం జరుగుతుంది. అలాగే ప్రత్యేకంగా 25వ తేదీ తెల్లవారుజాము నుండి మరలా ఏసుక్రీస్తు జన్మదినము సందర్భంగా కుటుంబ సమేతంగా దేవాలయాల్లో కూడుకొని ఆయనను ఆరాధిస్తామని వారు పేర్కొన్నారు.

ఘనంగా శ్రీ నలంద పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 (పామిడి)స్థానిక పామిడి పట్టణంలోని బీసీసీ రోడ్ నందు గల శ్రీ నలంద పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలో నాటక ప్రదర్శన చేయగా పాఠశాల డైరెక్టర్ ఎండి రవి మాట్లాడుతూ ఏసు అంటే రక్షకుడని పాపులను రక్షించుటకు దేవుడు మనిషి రూపంలో పుట్టాడని క్రైస్తవులకు బైబిల్ పవిత్ర గ్రంథమని ఈ గ్రంథంలో క్రీస్తు పుట్టుక మరియు ఆయనను శిలువ వేయబడ్డ ఘటనలు మరియు పాపులను రక్షించుటకు ఏసు తన పరిశుద్ధ రక్తాన్ని చిందించాడని అలాగే మనం ప్రతి మతాన్ని కులాన్ని ఆచారాలను గౌరవించాలని అదే మన భారతదేశ గొప్పతనమని కొనియాడగా ఈ కార్యక్రమంలో పరమతసహనం అనే నాటిక ఆకట్టుకోగా విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం లో హాజరయ్యారు.



పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం డైలీ డిసెంబర్ 24:–

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద సంబేపల్లి మండలం, శెట్టిపల్లి గ్రామానికి చెందిన సి. మహేష్ అనారోగ్యానికి గురి కావడంతో ఆయనకు 5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాన్ని మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ....పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి పది కాలాలపాటు ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు.రాబోయే రోజులలో పేదరికం లేని సమాజం నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

ముండ్లవాండ్లకోట పల్లిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, జనసముద్రం డైలీ డిసెంబర్ 24:–

చిన్నమండెం మండలం, ముండ్లవాండ్లకోట పల్లిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కేశపురం గ్రామంలో నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గం లో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మో టార్లు బిగించి గ్రామాలకు నేటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు లబ్ధి కలిగించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వర రావు యాదవ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 (డోన్)ఎన్నికల ప్రచారంలో బీసీల సంక్షేమంపై ఇచ్చిన మాటకోసం సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా టీడీపీ బీసీ నాయకులుబీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి. నారా చంద్రబాబునాయుడు ధృష్టి పెట్టారని, ఇందులో భాగంగానే బీసీలకు లబ్ధి కలిగించేలా కార్యక్రమాలకు చేపట్టేందుకు చంద్రబాబునాయుడు భావిస్తున్నారని, బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై చంద్రబాబునాయుడు సమీక్ష చేయడం శుభపరిణామమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వర రావు యాదవ్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ బీ.సి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణుడు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, రాష్ట్ర, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, రాష్ట్ర సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చింతమాను సురేంద్ర నాయుడు, జిల్లా బీసీ యూత్ అధ్యక్షులు కిరణ్ తో కలిసి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు విలేఖరులతో మాట్లాడటం జరిగింది.ఈ సంధర్భంగా మాట్లాడుతూ వై.ఎస్ జగన్ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, బీసీలంటే బ్యాంకు కార్డు కాదు బ్యాక్ బోన్ అంటూ మాటమాటలు చెప్పి 2019 ఎన్నికల్లో గెలుపొందారని, వై.ఎస్. జగన్ నిర్లక్ష్యం కారణంగానే బీసీలకు ఉన్నటువంటి రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి దాదాపు 16 వేల 500 మంది రాజకీయ పదవులకు దూరం అయ్యారని అన్నారు.చంద్రబాబునాయుడు బీసీల రాజకీయ ఎదుగుదలకు గుర్తింపు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే బీసీల అభ్యునతి కోసం 34 శాతం రిజర్వేషన్ల సాధనకు సుముఖత వ్యక్తం చేసినందున వారికి తెలుగుదేశంపార్టీ బీసీల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.రాష్ట్రంలో ఉన్నటువంటి బీ.సీ సంక్షేమ హాస్టళ్లలో బాలికల హాస్టళ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని సీ.ఎం ఆదేశించారని, గత

ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల డైట్ బిల్లల బకాయిల్లో ఇప్పటికే రూ. 76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందని, ప్రభుత్వం చెల్లించగా పెండింగ్ లో ఉన్న రూ.34.14 కోట్లను త్వరలో చెల్లించాలని సీ.ఎం ఆదే శించారని అలాగే 2024 25 సంవత్సర బడ్జెట్లో ప్రభుత్వం రూ. 135 కోట్లు కే బాయించిందని అన్నారు. స్కిల్ ఎడ్యుకేషన్లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతి శాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నస్ వంటివి ఎస్. ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా బీసీ విద్యార్థులకు అందించనున్నారని, 26 జిల్లాలలోని 104 బీసీ హాస్టళ్ళలో పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవేంద్ర గౌడ్, వీరేష్, డి.వి.చంద్ర పాల్గొన్నారు.

గోకులాలు, వాటర్ షెడ్డు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన పిడి వెంకటరత్నం

లక్కి రెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 లక్కిరెడ్డి పల్లి మండలం ఎర్రగుడి గ్రామం పాలెం గొల్లపల్లె పరిసర ప్రాంతాల్లో గోకులాలు, వాటర్ షెడ్ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన పిడి వెంకటరత్నం, ఏపీ డి నందకుమార్, ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీఓ వెంకటపతి పాలెం లో కొందరు రైతులు గోకులాలు, వాట్ షెడ్ కింద నమోదైన, కటవ అభివృద్ధి పనులను వారి బృందంతో తనిఖీ చేసి నాణ్యతగా కట్టుకోవాలని రైతులకు సూచించాడు వీలైనంత తొందరగా కట్టేయాలని తెలియ చేశారు తదనంతరం ఎంపీడీవో సభా ప్రాంగణంలో మీటింగ్ నేర్పరిచి ఎవరైతే గోకులాలు అభివృద్ధి పనులు చేస్తున్నారో రైతులకు అలాగే టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమయపాలన కలిగి ఉండాలని, తగిన సమయంలో రైతులకు అందుబాటులో ఉండి పనులు పూరించి వారికి డబ్బులు ప్రభుత్వం నుండి ఇప్పించి తొందరగా పనులు చేయించాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో పిడి వెంకటరత్నం, ఏపీ డి నందకుమార్, ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీవో వెంకటపతి, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

పల్నాడు ప్రజానాడి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగేంద్ర

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 24.25.12.2025 అనగా బుధవారం పుట్టినరోజు జరుపుకుంటున్న "పల్నాడు ప్రజానాడి" ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ బీర్నీడి శ్రీనివాస్ కి మాచర్ల పట్టణంలోని పదో వార్డ్ యూత్ ప్రెసిడెంట్ నాగేంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరైన బొల్లు శ్రీనివాస్ రెడ్డి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 (పామిడి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం రోజున విజయవాడ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు అగ్రికల్చరల్ ప్రమాణ స్వీకారానికి హాజరైనటువంటి ఆంధ్రప్రదేశ్స్టేట్ సెక్రటరీ తెలుగు రాష్ట్ర రైతు కన్వీనర్ బొల్లు శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రైతు సంఘం నాయకులు పామిడి8వ వార్డు ఇంచార్జ్. కొండూరు చింత రఘునాథ్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అనంతపురము జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలు

-పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 (గుత్తి)

అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో అనంతపురము జిల్లా టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్,మరియు అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని క్రిస్టియన్ సోదరి సోదరీమణులకు, హాజరైన వారికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, జిల్లా పార్టీ నాయకులు కూచి హరి, సరిపుటి రమణ, లింగారెడ్డి, వడ్డే వెంకటేష్, కురుబ నారాయణస్వామి, మణికంఠ బాబు, మహిళా నాయకులు స్వప్న, వెంకటేష్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెహ్రూనగర్ తండాలో కొత్త సిమెంట్ రోడ్డు ప్రారంభం

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 24.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని నెహ్రూనగర్ తండాలో నూతన సిమెంట్ రోడ్డు ను ఆ గ్రామ టీడీపీ నాయకులు మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తడ్కల్ క్లస్టర్ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు ఎస్సై విజయ్ కుమార్ ను ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23 సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్: నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి లింగోల యాదయ్య,సహాయ కార్యదర్శి చిలక గంగారాం,మంగళవారం కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వారికి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సాయిలు, ఎర్రోళ్ల రాజు,ఎర్రోళ్ల డేవిడ్,

గీతా విద్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి జనసముద్రం న్యూస్):చొప్పదండిలోని గీతా విద్యాలయం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు మేరీ మాతా మరియు శాంత క్లాస్ వేష ధారణలో వచ్చి సంబరాలు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ లింగారావు కేక్ కట్ చేసి క్రిస్మస్ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియచేశారు. పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్ బాల్ జట్టుకు ఎంపికైన ప్లై సి

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి డీఎస్సీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలో ప్రతిభ కనబరిచిన దొనకొండ మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ప్రైసీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహారావు శ్రీనివాసరావు తెలియజేశారు ఈనెల 28 నుంచి చెన్నైలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రైసీకి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది

గాదెరుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనం గా సెమీ క్రిస్మస్ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 24

మహాబూబబాద్ పట్టణ పరిధిలోస్థానిక గాదరి కుమార్ రెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు విద్యార్థినీ విద్యార్థులు దేవదూతల అలంకరించుకొని నృత్యాలను చేశారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ మన భారతదేశంలో అన్ని మతాలు అన్ని కులాలకు సమాన గౌరవం ఉంటుందని యేసు క్రీస్తు యొక్క జీవన విధానం ఆదర్శమని శాంతి సమాధానం కోసం ఆయన ప్రాణాలర్పించారని ఆయన జన్మదిన వేడుకలను సుమారు ప్రపంచవ్యాప్తంగా జరుపుతారని అన్నారు భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న మన దేశంలో అన్ని అన్ని మతాల సంస్కృతులను గౌరవించే ఏకైక దేశం మన భారతదేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్ ,రఘు వీరన్న ,రాధిక ,అశోక్ ప్రణీత్ రామ్మూర్తి వసీమ అర్పిత జోష్ణ చైతన్య తేజస్విని నిర్మల ప్రభావతి వెన్నెల రేణుక సరస్వతి తదితరులు పాల్గొన్నారు

భద్రాద్రి రామాలయాన్ని దర్శించుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

జనసముద్రం డిసెంబర్ 24 బ్యూరో చీఫ్ టి జిఎ పి తమ ఉద్యోగా లు రెగ్యులర్ చేయాలని గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగు లు సమ్మెలో భాగంగా ఈరోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి వినతి పత్రాన్ని అందజేశారు.ముందుగా ఉద్యోగస్తులందరూ భద్రాచలం పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించి రామాలయం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఉద్యోగస్తులందరూ మాన్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి గారు మా కోర్కెలు మన్నించి మా ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని, మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మరణించిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ చంద్, మహిళా అధ్యక్షురాలు ఎం. తులసి, కార్యనిర్వాహక అధ్యక్షులు సిద్దయ్య, సలహాదారు వనమా సురేష్, కవిత, రామారావు, పార్వతి, విజయ్, గోపి, అర్జున్, ఉద్యోగులు పాల్గొన్నారు.

డాక్టర్ పట్ట అందుకున్న భువనగిరి పట్టణానికి చెందిన జువేరియా ఫాతిమా.

భువనగిరి,డిసెంబర్ 24జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:హంస వైద్య కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ పట్టా అందుకుంటున్న జువెరియా ఫాతిమాభువనగిరి పట్టణానికి చెంది న జువేరియా ఫాతిమాఅనే విద్యార్థిని ఐదేళ్లపాటు వైద్య విద్యను అభ్య సించి,తాను చదివిన చదు వులో అత్యంత ప్రతిభ కనబరిచి డాక్టర్ పట్టాను అందుకుంది.ఈ మేరకు మంగళవారం వైద్య విద్యార్థిని జువేరియా ఫాతిమా తాను వైద్య విద్యనభ్యసించిన సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాల డైరెక్టర్ చేతుల,మీదుగా డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. సామాన్య మధ్య తరగతికి చెందిన జువెరియా ఫాతిమా ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు భువనగిరి పట్టణం లోనే పూర్తి చేసింది.అనంతరం సొంతంగా కష్టపడి చదివి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరచడంతో సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాలలో బిహెచ్ఎంఎస్ కోర్సులో చేరింది.5 సంవత్సరాల వైద్య విద్య పూర్తయిన అనంతరం ఒక సంవత్సరం పాటు హైదరాబాద్ లోని పలు ప్రభుత్వ,ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని కళాశాల డైరెక్టర్ తోపాటు ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జువేరియా ఫాతిమా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిరుపేద రోగులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక పోతున్నారనే విషయాన్ని గమ నించి దృఢ నిశ్చయంతో ఇంటర్ పూర్తయిన వెంటనే ఆలోచించి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన లక్ష్యంతో డాక్టర్ వృత్తిని ఎంచుకున్నట్లు తెలిపారు.త్వరలో భువనగిరి పట్టణంలో నూతన ఆస్పత్రిని ప్రారంభించి నిరుపేద రోగులకు వైద్య సేవలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,అహ్మద్

జమాల్ షరీఫ్,ఫారోఖి మైనారిటీ జర్నలిస్టు ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, అహ్మద్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తియాక్, అహ్మద్,సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రఫీలతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు,డాక్టర్ పట్టా అందుకున్న జువెరియా ఫాతిమాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో పెరియార్ ఈవీ రామస్వామి 51 వవర్ధంతి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 24 హుజురాబాద్) మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో పెరియార్ ఈవీ రామస్వామి 51వ వర్ధంతిహ్యూమనిస్ట్ హౌస్ విజ్ఞాన వికాస కేంద్రం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెరియర్ ఇవి రామస్వామి చేసినటువంటి ప్రచారాలు ఆయన యొక్క ఆశయాలు చాలా చక్కగా వివరించడం జరిగింది. పెరియర్ ఇవి రామస్వామి బ్రాహ్మణీయ భావజాలాన్ని కులం,మతాల పేరుతో మనుషులను విడదీయరాదని భారతదేశంలోని మనుషులంతా ఒకటే అని ప్రజలకు ప్రజలందరూ మనిషిని మనిషిగా గౌరవించే సమాజం కోసం పనిచేయాలని కోరారు, మూఢనమ్మకాలను నమ్మవద్దని మనుషుల యొక్క నమ్మకాన్ని ఆసరా చేసుకొని బాబాలు స్వాములు భూత వైద్యులు స్వామీజీలు మోసం చేస్తూ ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీస్తారని ప్రజలకు అలాంటివి నమ్మకూడదని పిలుపునిచ్చారు సమాజం మార్పు కోసం తన చిన్నతనం నుండి శాస్త్రీయ భావజాలంతో ముందుకు నడుస్తూ ప్రజలకు మూఢనమ్మకాలు ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ అవగాహన కల్పించేవారు కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్మించలేము అనీ పెద్దలు చెప్పినట్టు దేశ ఆర్థిక అభివృద్ధి జరగాలంటే కులాలు మతాలు లేని సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు అంటరానితనంపై కూడా అనేక పోరాటాలు చేయడం జరిగింది జ్ఞానం పొందడానికి మంచి చదువులు చదివి విజ్ఞానం పొంది అజ్ఞానం విడాలని అప్పుడే సమాజ మార్పు జరుగుతుందని కోరినారు ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటాల బుచ్చయ్య సభ అధ్యక్షత వహించగా, మానవ వికాస వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు భోగం రమేష్ ,మరియు బొల్లారం చంద్రమౌళి హనుమకొండ జిల్లా చే పూలదండ వేయించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మిత్ర సంఘాలు



పాల్గొని వారియొక్క సందేశాలు ఇవ్వడం జరిగింది కలకోటి వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరీంనగర్ , కొంకటి స్వామి ఉపాధ్యక్షుడు, కరీంనగర్ జిల్లా శాఖ పెరిక సుందరయ్య కోశాధికారి హనుమకొండ జిల్లా ,మిడిదొడ్డి రాజు మానవ వికాస వేదిక సభ్యులు , మోలుగురి ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి హుజరాబాద్ , కొత్తూరు రమేష్ మానవికాస వేదిక సభ్యులు %ఉ%అడ్వకేట్ , పాక సతీష్ అంబేద్కర్ సంఘ నాయకులు , బొడ్డు సంజీవ్ అంబేద్కర్ సంఘ నాయకులు కల్వల మల్లయ్య అంబేద్కర్ సంఘ నాయకులు, బి శ్రీనివాస్ అంబేద్కర్ సంఘ నాయకులు , ఆర్ రవితేజ అంబేద్కర్ సంఘ నాయకులు , సిహెచ్ శ్రీనివాస్ అంబేద్కర్ సంఘ నాయకులు , ఉమా మహేష్ సోషల్ వర్కర్, ఎం శ్రీనివాస్ అంబేద్కర్ జి రవీందర్ అంబేద్కర్ సంఘం నాయకులు, వి విజయ్ సోషల్ వర్కర్ ,తదితరులు పాల్గొన్నారు. పెరియార్ ఇ వి రామస్వామి కి నివాళులు అర్పిస్తూ ఘనంగా నినాదాలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన చిత్రపటాలతో ర్యాలీ

అంబేద్కర్ పై అంజిత వ్యాఖ్యలు నిరసన కలెక్టర్ వినతి పత్రం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అణుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ ఆదేశాల మేరకు భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలంటూ డిమాండ్అమిత్ షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత దేశం సురక్షితంగా ఉందంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బిజెపి వారికి రాజ్యాంగం మీద గాని అంబేద్కర్ మీద గాని మూడు రంగుల జెండా పైన కూడా ఏనాడు గౌరవం లేదురాజ్యాంగం రాసినప్పుడు మొదట్లోనే చెత్తబుట్టలో పడేయాలని అన్న వారు ఆర్ఎస్ఎస్ వారు బిజెపి ఆర్ఎస్ఎస్ వారికి అట్ట అడిగిన వర్గాలు బాగుపడాలని ఏనాడు లేదుప్రజలు గమనించారు కాబట్టి బిజెపికి 400 సీట్లు ఇవ్వలేదు ఇచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారు కానీ ప్రజలు గమనించి తీర్పునిచ్చారు. అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని కోరారు. నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ గారిపై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారికి వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి

పోతున్న ప్రమోద్ కుమార్ తాగేళ్ళపల్లి రవికుమార్ బర్రె జాంగ్రీర్ , గ్రంథాలయ చైర్మన్ అవెజ్ చిస్థి, మార్కెట్ చైర్మన్ రేఖ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బాలయ్య,జిల్లా ముఖ్య నాయకులు పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ. ఆర్డిఓ కి మొక్కలు బహుకరించిన ప్రజా హృదయం.

హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24మహాబూబబాద్ పట్టణ పరిధిలోక్రిస్మస్ పండుగ సందర్భంగా ఇందిరానగర్ షారోన్ చర్చిలో సోమవారం నైటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమనికీ ముఖ్య అతిథి ఎంఎల్ఏ డాక్టర్ మురళి నాయక్. మరియు డిఆర్ఓ పాల్గొన్నారు. ఈ పండుగ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు బహుకరించారు.రాబోయే భావితరాల కోసం నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న అన్నారు. ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే కొన్ని లక్షల మొక్కలు నాటనని దీనికి నేను పొందిన ఆనందాన్ని ఎన్ని కోట్లు ఇచ్చిన రాని తృప్తి నాకు కల్గిందని.ఈ సమాజ శ్రేయాస్ కోసం సేవా చెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో అతిదులకు మొక్కలు ఇచ్చిన వారిలో దైద హర్షిత్.దైద హర్షిత.దైద హర్షిక.పాస్టర్ సంపత్ కుమార్ ఎమ్మార్వో ఆర్ఐ సంఘ సేవకులు పాల్గొన్నాను.

అవయవ దానం - అత్యున్నతమైన దానం

మానవత్వంతో అమరత్వం- మరణానంతర జీవం

మరణించి జీవించండి-తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం

(డి ఈ ఓ బి డి ఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 24మహబూబాబాద్ జిల్లాఅన్ని దానాల్లోకెల్లా అవయవ దానం అత్యున్నతమైన దని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానం తో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చునని,ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ ఆ వార్డు గ్రహీత డాక్టర్ పరికి పండ్ల అశోక్ పిలుపునిచ్చారుమంగళ నాడు కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామపంచాయతీ ఆవరణలో టి యు ఓ బి డి ఏ మరియు ఆరోగ్య మిత్ర సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్ పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు

ప్రపంచాన్ని చూడలేక,నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనాథ్, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, మిషన్ భగీరథ బాధ్యులు ఉమాశంకర్, జోగారావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, యూత్ లీడర్ భాను ప్రకాష్ , డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అతిథులు అవయవ దానం పై డాక్టర్ పరికిపండ్ల అశోక్ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి, పాల్గొన్న వారిచే అవయవదానం చేస్తామని ప్రమాణం చేయించారు.

జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 25 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్ రైస్ మిల్ డ్రైవర్స్ మెరుగైన వేతన ఒప్పందాలు చేయడానికి యజమాన్యం ముందుకు రావాలని ఈరోజు హుజూర్ నగర్ పారు బాయిల్డ్ రైస్ బిల్లు డ్రైవర్లను జనరల్ బాడీ సమావేశానికి స్థానిక పద్మశాలి భవన్ లోని ఐ ఎన్ టి యు సి బి ఆర్ ఎస్ కె వి సిఐటియు సలికంటి జానయ్య పర్వతాలు సల వారి అధ్యక్షత వర్గం గా వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అనుకూలంగా వేతనాలను పెంచడానికి ముందుకు రావాలని అదేవిధంగా ఈ ఎస్ ఐ పి ఎఫ్ నిర్లక్ష్యం చేయరాదని కోరినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి పచ్చిపాల ఉపేందర్ సిఐటియు జిల్లా నాయకులు శీలం శీను ఐ ఎన్ టి సి నాయకులు బెల్లంకొండ గురువయ్య ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల రాము చిట్యాల అమర్నాథ్ రెడ్డి మేకపోతుల తిరుపతయ్య కోటేశ్వరరావు ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు

కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన అయ్యప్ప స్వాములు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //డిసెంబర్ 24 జమ్మికుంట)

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో అయ్యప్ప గురు స్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంటకు చెందిన అయ్యప్ప స్వాములు బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో కలిసి కలవడం జరిగింది. ఈ ప్రాంతానికి చెందిన సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు జనవరి 5, 9 తేదీలలో శబరిమలై వెళ్లడం కొరకు మూడు నెలల క్రితం కోర్బా ఎక్స్ ప్రెస్ రైలు టికెట్లు బుక్ చేసుకోవడం జరిగింది. అనివార్య కారణాలవల్ల ట్రైన్ ను రైల్వే శాఖ రద్దు చేయడంతో అయ్యప్ప స్వాములు తీవ్ర ఆందోళనతో బండి సంజయ్ గారికి కలిసి విషయం చెప్పడం జరిగింది. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి స్వాములకు ఇబ్బంది కలగకుండా చూడాలని తన కార్యదర్శి ఐఏఎస్ అధికారి వంశీకి చెప్పడం జరిగింది.సుధాకర్ గురుస్వామి, మణికంఠ స్వామి, రాజశేఖర్ స్వామి, గోపి స్వామి, నిఖిల్ స్వామి, మల్లేష్ స్వామి ఉన్నారు

వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహనా కల్పించాలని,

- అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి అన్నారు.

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 24

మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 న అమలులోకి వచ్చిందని అలాగే వినియోగుదారు ల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణాల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. వినియోగదారులు ఆహార పదార్థాలు, నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినయోగదారుల ఫోరమ్ లో అర్జీ దాకాలు చేసి న్యాయ పరంగా నష్ట పరిహారం పొందాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు, చట్టాలపై అన్ని వినియోగదారుల సంఘాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని అభినందించారు. అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఆహార తనిఖీలలో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టలని అన్నారు. వినియోగదారులు ఎక్కడకూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని నకిలీ వస్తువుల మోసాల నుండి బయటపాడాలంటే వినియోగదారులలో చైతన్యం అవసరమని అన్నారు. వినియోగదారుల సంఘాల సూచనలు, సలహాలు తప్పక పరిగణలోకి తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ సంఘాల అధ్యక్షులు, సుధాకర్, జానీ, విజయ్ కుమార్, శ్రీనివాస్ , సత్య నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోర్టు రోడ్డుకు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు వేయాలని కమిషనర్ను కోరిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులో జిల్లా కేంద్రంలో మూడవ రైల్వే ట్రాక్ పనులు జరుగుతున్నందున కోర్ట్ రోడ్డును రైల్వే శాఖ వారు ఆకస్మికంగా మూసివేసిన సందర్భంలో ఈరోజు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ సందర్శించారు

ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి వెంటనే ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా 50 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మించాలని కోరడం జరిగింది మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎక్కువమంది ఈ గేట్ నుండే రవాణాతో వెళుతున్నందున వెంటనే సిసి రోడ్డు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ రవీందర్ ని

సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారది రెడ్డి కోరారు

చిత్రంలో 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న మరియు మున్సిపాలిటీ ఉపేందర్ పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న నునా వతు బాలు వెతుకు కుమార్

బిగ్ టీవీలో మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి పై అసత్య ప్రచారం మానుకోవాలని మచ్చలేని అభివృద్ధి ప్రదాత పైళ్ళ శేఖర్ రెడ్డి అసత్య ప్రచారం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

నిన్న బిగ్ టీవీలో మాజీ ఎమ్మెల్యే శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి మీద అసత్యపు ప్రచారం చేసిన దానికి ఈరోజు భువనగిరి పట్టణ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యే శ్రీ పైల్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు ఏలాంటి మచ్చ లేకుండా ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకుపోయిన వ్యక్తి ఎక్కడ కూడా ఒక గజం జాగకాని కబ్జా చేసినట్టు నిరూపించి వార్త ప్రసారం చేయాలి కానీ ఎలాంటి వాస్తవాలు లేని విషయాన్ని వాస్తవంగా చిత్రీకరించి చూపించడం మరియు కనబడుటలేదు అని అసత్యపు ప్రచారాలు అని కుట్రపూరితంగా ఈ వార్తను చూపించడం జరిగింది. మొన్న జరిగిన లగచర్ల రైతులకు సంఘీభావంగా భువనగిరి పట్టణంలో జరిగిన వినతి పత్రం కార్యక్రమానికి మరియు రైతులకు రైతుబంధు ఇవ్వాలని మీడియా

సమావేశం ఏర్పాటు చేయడం మరియూ భువనగిరి పట్టణంలో దీక్షా దివాస్ కార్యక్రమం లో మరియు రాష్ట్రస్థాయిలో రెసిడెన్షియల్ హాస్టల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న దానిని దృష్టిలో పెట్టుకొని భువనగిరి పట్టణంలోనిరెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించడం జరిగింది మరియు ఇందిరా పార్క్ లో జరిగిన త్రిబుల్ ఆర్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నా లో రైతులకు మద్దతుగా ఇలా అనేక కార్యక్రమంలో పాల్గొంటున్నప్పటికీ కనబడటం లేదు అని మాజీ ఎమ్మెల్యే గారి మీద కావాలని బిగ్ టీవీ వారు అసత్యపు ప్రచారాన్ని చేయడం సరైన పద్ధతి కాదని మీరు రానున్న రోజుల్లో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చూయిస్తే మీ టీవీ కార్యాలయం ముట్టడిస్తామని ఈరోజు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ మున్సిపల్ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్ దొడ్డికాడి భగత్ నాయకులు బబ్లు, ఇస్మాయిల్, శివ కుమార్, సుభాష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా గీతాంజలి హై స్కూల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24

మహబూబాబాద్ లో రైతు దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి కార్యక్రమంలో భాగంగా పిల్లలు వివిధ వేషధారణలో వచ్చి రైతు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు పూర్వీకులు నేర్పించిన వ్యవసాయాన్ని పనిముట్ల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు ఆటపాటలతో అలరిస్తూ రైతు యొక్క ముఖ్య ప్రాముఖ్యత గురించి రైతు యొక్క విలువల గురించి చక్కగా అర్థమయ్యేలా వివరించారు కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ కోన కంచి రామకృష్ణ పాల్గొని వ్యవసాయంలోనే సాయం ఉంది రైతు యొక్క ప్రాముఖ్యత చాలా ఉంది రైతే లేకపోతే మనకు జీవనం అంటూ ఉండదు. రైతే రాజు కావాలి. రైతు దేశానికి వెన్నుముక లాంటివాడు అని రైతుల గురించి పిల్లలకు వివరిస్తూ రైతు యొక్క ప్రాముఖ్యతను రైతును ఎలా కాపాడుకోవాలి అనే అంశాల పైన చక్కగా వివరించారు ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రావు మమత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి -బట్టుపల్లి అనురాధ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు

యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేటట్లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఆమె అన్నారు.ఈ దేశ అణగారిన ప్రజల వెలుగు జ్యోతి మహనీయులు అంబేద్కరన్నారు.రాజ్యాంగబద్ధంగా

ఎన్నికైన అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు.ఆధునిక సమాజంలో బిజెపి అంటరానితనం ఉండకూడదుసమానత్వాన్ని పాటించాలని అని చెబుతూనే నిండు సభలో అమిత్ షా అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేయడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు.యావత్ దేశ ప్రజలకు రక్ష భారత రాజ్యాంగం అని తెలిపారు.భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేయాలని ఆలోచనలో బిజెపి అడుగులు వేస్తుందని తెలిపారు.దేశంలో బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టేలా ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరారు.అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించి దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,వనం రాజు,కల్లూరి నాగమణి,పట్టణ కమిటీ సభ్యులు దిడ్డికాడి మైసయ్య,వల్దాస్ అంజయ్య,బర్ల వెంకటేష్,చింతల శివ,మాటూరి కవిత,బండారి బాలమణి పాల్గొన్నారు.

క్రమశిక్షనే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది.

- జంగిలిగొండ టూ... అమెరికా
- ఉన్నత చదువులకై అమెరికా వెళ్తున్న సరస్వతీ పుత్రిక.
- శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24

మహబూబాబాద్ జిల్లా జంగిలిగొండ.

క్రమశిక్షనే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. మంగళవారంనాడు ఉన్నత చదువులకై అమెరికా వెళ్తున్న జంగిలిగొండ గ్రామానికి చెందిన జక్క మానసకు శాలువతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మనిషిని మనిషిగా నిలబెట్టేది చదువే అని అన్నారు. మన భవిష్యత్తును తీర్చిదిద్ది మన కలలను సాకారం చేసే అమూల్యమైన జ్ఞానజ్యోతి చదువే అన్నారు. ఆర్థిక స్థితిగతులను అధికమిస్తూ క్రమశిక్షణతో మానస ఉన్నత చదువులకోసం అమెరికా వెళ్లడం అనేది గొప్ప విషయమని కొనియాడారు. ఈవిషయం జంగిలిగొండ గ్రామానికే గర్వకారణమని అన్నారు.

కూతురిని కష్టనష్టాలకోర్చి కూలీనాలి చేసికుంటూ చదివించిన ఇలాంటి తల్లిదండ్రులు సమాజానికి

ఆదర్శప్రాయం అని అన్నారు.

చదువులతల్లి సరస్వతి జీవితంలో గొప్ప విజయాలు సాధించి కన్న తల్లిదండ్రులకు, ఊరికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు ఆడపిల్లను బడికి పంపని సమాజం నుండి అమెరికా పంపే చైతన్యం రావడం శుభసూచకన్నారు. తన లక్ష్యం కోసం పయణమైన సరస్వతి గొప్ప వ్యక్తిగా విరాజిల్లుతూ యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆశీర్వదించారు.

ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గుండెల రాజు, సరస్వతి తల్లిదండ్రులు జక్క శ్రీనివాస్, భాగ్యమ్మ, వెంకట్రామ్ నర్సయ్య కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలి..

క్రిస్మస్ వేడుకలలో ప్రేమ విందు కార్యక్రమములో ముఖ్యఅతిథి పాల్గొన్న కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం.

జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని CSI క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సమాజరుగ్మతలను పారద్రోలడానికి ఏసుప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ వేడకులను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా క్రిస్మస్ , న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి పాస్టర్ మాట్లాడుతూ.రాష్ట్రప్రభుత్వంఅన్ని కులాలు, మతాలను గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని కోరారు.సమాజంలో చెడును నిర్మూలించే విధంగా తమ వంతుగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు, ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికిఎల్లప్పుడూసిద్ధంగా ఉంటానన్నారు. డోర్నకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురవి మండల తాసిల్దారు ,ఎంపీడీవో , కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు ,మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కు రవి మండల టౌన్ అధ్యక్షులు రాజేంద్ర కుమార్ , కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని,అనిల్ , కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీధర్, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్ మాజీ సర్పంచ్ తుకారాం నాయక్, కురవి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కామెండ్ల వీరన్న , దళితరత్న దైదభద్రయ్య, కురవి గ్రామ ఉపాధ్యక్షులు బాధ వీరభద్రం,మాజీ వార్డ్ నెంబర్ లక్ష్మణ్ నాయక్, బుక్క నాగరాజు, రేకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు లాలా నాయక్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ సభ్యత్వ నమోదు

ఖానాపూర్ నియోజకవర్గం, డిసెంబర్ 24,
(జనసముద్రం న్యూస్) జన్నారం:

జన్నారం మండలంలో టియుడబ్ల్యుజే ఐజేయు యూనియన్ సభత్వ నమోదు కార్యక్రమంను మండల ప్రెస్ క్లాబ్ అధ్యక్షుడు సిలివేరి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించారు.

మంగళవారం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాగె సత్యం సమక్ష్మంలో భాగంగా జన్నారం మండలంలోని వివిధ పత్రికలకు చెందిన 24 మంది పాత్రికేయులు అ యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. టియుడబ్ల్యుజే ఐజేయు సభ్యత్వం నమొదు చేసుకున్న సబ్యులు ఓకే మాటపై వుండి అందరు కలిసి సమావేశం చేసుకోవాలి. మండల ప్రెస్ క్లాబ్ లో హజరైవ సబ్యుల కమిటి డబ్బులు తీసి సమక్ష్మంలో కార్యాక్రమాలు జరుపుకోవాలి. ఈ కార్యక్రమంలో యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డేగ సత్యం, రాష్ట్రా కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి వంశీ కృష్ణ, జన్నారం మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

జనగాం భావన జ్ఞాపకార్థంగా సందర్భంగా అన్నదానం.. వృద్ధాశ్రయంలోపండ్ల పంపిణీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో స్థానిక13వ వార్డు కౌన్సిలర్ జనగామ కవిత నరసింహ చారి గారి కీర్తిశేషులు కుమారి భావన గారి జన్మదిన సందర్భంగా, సహృదయ వృద్ధ ఆశ్రమం లో పండ్లు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ మాయ దశరథ పాల్గొని మాట్లాడుతూ జనగాం కవిత నరసింహ చారి గారి కూతురు బాహన భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె పేరు మీద సేవా కార్యక్రమం చేయడం సంతోషకరమైన విషయం గతంలో కూడా భువనగిరి పట్టణానికి వైకుంఠ రథాన్ని అందించడం , ఈరోజు వారి కూతురు పుట్టిన రోజు సందర్భంగా సహృదయ వృద్ధాప్యత ఆశ్రమం నిరుపేదలైన

పేదలకు దుప్పట్లు పండ్ల పంపిణీ చేయడం జరిగినది కౌన్సిలర్ కవిత నరసింహ చారి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ చందా

మహేందర్ గుప్తా జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ రత్నపురం బలరాం రాళ్ల బండి కృష్ణ చారి ఎంగిలి లక్ష్మణ్ మాణిక్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చిన దివ్యాంగులు

శేరిలింగంపల్లి డిసెంబర్ 24 జనసముద్రం న్యూస్

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని దివ్యాంగుల పట్టణ సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మార్వో వెంకట్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగులకు ఎలాంటి భవనాలు లేవని ప్రతినెల సమైక్య సమావేశాలు జరుపుకుంటున్న మాకు భవనాలు లేక ఫుట్పాతుల పైన చెట్ల క్రింద వానకు తడిసి ఎండకు ఎండి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నామని మా దివ్యాంగులపై దయవుంచి నియోజకవర్గంలో దివ్యాంగుల భవనం కట్టించాలని దాని ద్వారా

చాలామందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘీక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు పెరియార్"దర్గాయి హరిప్రసాద్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,:

దేశంలో సాంఘీక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు పెరియార్ ఇవి రామస్వామీ నాయకర్ అని అతని ఆశయాల సాధనకు కలిసి ఉద్యమించాలని దళిత గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ సురుపంగ శివలింగం అన్నారు.

పెరియార్ ఇవి రామస్వామీ వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని నాలెడ్జ్ సెంటర్ లో పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం మూఢ విశ్వాసాలు, మూడాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి

అన్నిట్టికంటే ఆత్మగౌరవమే ప్రధానమని ఆత్మగౌరవ ఉద్యమం నడిపిన మహనీయుడు పెరియార్ అని అన్నారు.దక్షణ భారత దేశంలో ఆయన చేసిన ఉద్యమస్ఫూర్తితో—జకీయపార్టీలు ఆవిర్భవించాయని అన్నారు,

పెరియార్ కలలుగన్న కుల రహిత సమ సమాజ స్థాపనకు నిమ్న వర్గాల ప్రజలు ఐక్యం కావలనికోరారు.ఇప్పటికి గ్రామీణ ప్రాంతాలతో పాటుగాపట్టణాల్లోసైతంకుల వివక్ష, మూడాచారాలు కొనసాగుతుండటం విచారకరమని అన్నారు.

ఇప్పటికైనా నిమ్న వర్గాల ప్రజలు మూఢవిశ్వాలకు లోను కాకుండా కుల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, బుగ్గ మైసయ్య, వనం రాజు, బొడ్డు కృష్ణ, చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇది కదా కాంగ్రెస్ ప్రజా పాలన అంటే

- కడెం ప్రాజెక్టు కి పూర్వ వైభవం తీసుకొచ్చి
- 9కోట్ల 46లక్షలు మంజూరు చేయించిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కడెం ఆయకట్టు సాగు రైతులు

ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 24
జన సముద్రం న్యూస్

గత ప్రభుత్వ పాలన లో అనేక ఇబ్బందులు పడ్డ ప్రాజెక్ట్ కి ఇప్పుడు పర్వ వైభవంలా,నిండు కుండలాగా జలకళ సంతరించుకున్నది. ప్రతి చుక్క ఒడిసి పడుతూ లికేజిలు లేకుండా సాగునీరు తాగునీరు కి ప్రాముఖ్యత ఇస్తూ ఆయకట్టు కింద ఉన్నా సాగు పొలాలకు సుమారు 70 వేల ఎకరాల కి నీరు అందిస్తూ పంటలను సస్యాశ్యామలం చేస్తున్న కడెం ప్రాజెక్టు

ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక చొరవ చూపి 9కోట్ల 46 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారికి ప్రభుత్వ పెద్దలకి పేరు పేరు నా ఆయకట్టు కింద ఉన్న రైతుల తరుపున కడెం మండల కాంగ్రెస్ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వం కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన కడెం ప్రాజెక్టు రైతులు.

టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) సభ్యత్వ నమోదు

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: డిసెంబర్ 24:
పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్, ప్రెస్ క్లబ్ భవన్ లలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జే యూ) ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు చేపట్టారు. మండలంలోని పలు పత్రికలకు చెందిన 25 మంది పాత్రికేయులు యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా టీ యూ డబ్ల్యూ జే అధ్యక్షులు డేగ సత్యం మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్ట్ ల సేవలను అందరూ గుర్తించేలా పాటుపడతామన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ

సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు.
అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ భవన్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని జర్నలిస్టులందరూ ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.అంతకుముందు ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులను స్థానిక ప్రెస్ క్లబ్ పాత్రికేయులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి వంశీ కృష్ణ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి పారువెల్లి సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు పేరం రమేష్,స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, పాత్రికేయులు పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ రామస్వామి వర్ధంతి

(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 24 హుజురాబాద్)
హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పెరియార్ రామస్వామి 51వ వర్ధంతిసందర్భంగాజ్యోతిబాపూలే కమిటీ మాజీ చైర్మన్ సందేల వెంకన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి పుష్పాంజలి ఘటించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ విలువల పేరుతో బానిసత్వానికి బాటలు వేసి సామాజిక వివక్షతకు కారకులైన సామాజిక న్యాయ వ్యతిరేక శక్తులకు ఎదురోడ్డి అలుపెరుగని పోరాటం చేసి ఈ సమాజంలో స్త్రీ కూడా పురుషునికి ఏమాత్రం తీసిపోదని స్త్రీల న్యాయపరమైన హక్కుల కొరకు ఆనాడే పోరాటం చేసిన మహనీయుడు పెరియార్ అని తెలియజేస్తూ అట్టడుగు వర్గాల సామాజిక న్యాయం సర్వ మానవాళి ఆత్మ గౌరవం కొరకు అహర్నిశలు పాటుపడిన ఆదర్శమూర్తి పెరియారు రామస్వామి అని కొనియాడినారు. వారి భావాలు సజీవంగా నిలిచే విధంగా ముందుకు తీసుకపోవాల్సిన బాధ్యత నేటి తరం పై ఎంతో ఉందని ఈ సందర్భంగా తెలియజేసినారు. కార్యక్రమములో కే సి రెడ్డి నరసింహారెడ్డి ,ముక్క రమేష్, కట్కూరి రాజేందర్ ,సొల్లు శంకర్ ,ఆడెపు శ్రీనివాస్ ,రామ్ సారయ్య ,పసుల స్వామి ,రాము రాజేశ్వర్ ,కొలిపాక సారయ్య ,శనిగరం భాస్కర్ , సాదుల రవీందర్ ,మొలుగూరి కొమురయ్య,వేల్పుల రత్నం ,వేల్పుల భాస్కర్ ,పి రవీందర్ ,అచ్యుతాకర్, దాట్ల ప్రభాకర్, బాబర్ ,తదితరులు పాల్గొన్నారు

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రాన్ని అందజేసిన భవాని యూత్

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్
డిసెంబర్ 24

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చౌటుప్పల్మున్సిపల్కార్యాలయంలో భవాని యూత్ ఆధ్వర్యంలో భవాని యూత్ గౌరవాధ్యక్షులు,
సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపగొని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గత పదిహేను సంవత్సరాలుగా భవానీ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను, కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ చేయనటువంటి విధంగా దుర్గామాత ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే విధంగా కబడ్డీ టోర్నమెంట్ లను నిర్వహిస్తూన్నమని అన్నారు. కావున భవాని యూత్ కు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్ లు ఎండి బాబా షరిప్, సందగాళ్ల విజయ సతీష్ గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, కొయ్యాడ సైదులు గౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, పోలోజు వనజ అనిల్ చారి, అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బత్తుల రాజ్యలక్ష్మి, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిలి సుభాష్ కుమార్, అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మారపాక శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శాలిపేటలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
డిసెంబర్ 24 మెదక్ జిల్లా:
చిన్నశంకరపేట మండలం శాలిపేట గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ మంగళవారం నుండి ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తం ఐదు టీములు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. విన్నర్ కు 15000, రన్నర్ కు 10000 రూపాయలను అందిస్తున్నామని, ప్రైజ్ మనీని గ్రామానికి చెందిన ఐరెని శ్రీనివాస్ గౌడ్ అందించారని వారు వివరించారు.

వైభవంగా రేణుక మాతా అభిషేకం.

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం,
డిసెంబర్ 24 (జనసముద్రం న్యూస్):
ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని అంకం అమూల్య రవితేజ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 53 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అంకం అమూల్య రవితేజ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, అంకం సత్తయ్య, సంజీవరావు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టి ఎన్జీవో సభ్యత్వం నమోదు

ఖానాపూర్ నియోజకవర్గం, డిసెంబర్ 24, జనసముద్రం న్యూస్ జన్నారం: జన్నారం మండలంలో టిఎన్ జీవో సభ్యత్వ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళవారం జన్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కోందరు టిఎన్ జీవో లో సభ్యత్వం నమోదు చేసుకుని, పత్రాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అస్సోసియేట్ అధ్యక్షుడు శ్రవణ్ మంచిర్యాల జిల్లా పంచాయతీ అధ్యక్షుడు, చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నరేందర్, జన్నారం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మధు కుమార్, క్యాషియర్ విశ్వ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశంను కలిసిన నాయకులు

మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆద్వర్యంలో చొప్పదండి నాయకులు మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వీరితో పాటు స్థానిక చొప్పదండి మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న మరియు గుర్రం రమేష్ గౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

గీతాంజలి హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24

మహాబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో గీతాంజలి హై స్కూల్ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు
పిల్లలు వివిధ రకాల దుస్తులతో ఓల్చి అలరించారు ఏసుక్రీస్తు యొక్క గొప్పతనం కులాలు, మతాలు అన్ని ఒకటే వాటి గురించి చక్కనైన ప్రదర్శనలతో నోత్యాలతో వివరించారు అనంతరం పాఠశాల డైరెక్టర్ శ్రీ కోన కంచి రామకృష్ణ గారు పిల్లల్ని అభినందిస్తూ కుల మతభేదం అన్ని సమానం ఏ పండుగ అయినా విలువలను పెంచుకుంటూ ముందుకెళుతూ సమాభాగం లో కసుసుఖాలు పంచుకోవాలని పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు కార్యక్రమంలో మమత ప్రిన్సిపాల్ రావు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

గురుకుల విద్యార్థిని అమూల్యను పరామర్శించిన కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి.

జనసముద్రం న్యూస్ ,పినపాక ,డిసెంబర్ 24.
పినపాక మండలం ,పెంటన్నగూడెం గ్రామానికి చెందిన గుమాస్ అమూల్య పాల్వంచ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది.ఇటీవల అనారోగ్యానికి గురై 15 రోజుల పాటు పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది.డిసెంబర్ 21న డిశ్చార్జి అయి ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుకున్న కాంగ్రెస్ నాయకుడు ఉడుముల రవీందర్ రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి అమూల్య తో ముచ్చటించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు.ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో మాట్లాడి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుస్తులను పర్మినెంట్ చేయ్యాలి.
-భద్రాచల రామయ్యకు వినతిపత్రం.

జనసముద్రం న్యూస్ ,మణుగూరు, డిసెంబర్ 24.
సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని గత కొన్ని రోజులుగా ఉద్యోగులు నిరసన దీక్ష చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి సేవ చేస్తున్నామని తెలిపారు. తమ సమస్యలను దేవునికైనా చెప్పుకుంటే తీరుతాయని, పినపాక మండలానికి చెందిన సమగ్ర శిక్షా ఉద్యోగులు సమస్యల సాధన కొరకు గత కొద్దీ రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మేలో భాగంగా మంగళవారం భద్రాచలంలో కొలువై ఉన్న శ్రీశ్రీ సీతారాముల స్వామీ వారిని దర్శించుకొని, సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రార్థిస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పినపాక మండలానికి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వీయ పరిపాలన కోసం రూపొందించబడినది పీసా చట్టం : ఎంపీడీవో రామకృష్ణ.

జనసముద్రం న్యూస్, పినపాక, డిసెంబర్ 24.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలోని ప్రతి పంచాయతీ కార్యాలయం నందు పీసా చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా పినపాక పంచాయతీ కార్యాలయం నందు స్థానిక సెక్రటరీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షతన గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996లో పీసా చట్టాన్ని రూపొందించిందని ,దీని ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలలో స్వీయ పరిపాలన, గ్రామ సభల ద్వారా స్వయం పాలనను ప్రోత్సహిస్తుందని, గ్రామస్థాయి ప్రణాళికలు రూపొందించడం, సహజ వనరులపై సంప్రదాయ హక్కులను గుర్తించే క్రమంలో పీసా చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ గ్రామ సభలో పంచాయతీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీను, డ్వాక్రా గ్రూప్ మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ ఎల్ భాస్కర్ నాయక్.



జనసముద్రం న్యూస్,పినపాక, డిసెంబర్ 24.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ అధికారి ఎల్ భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించడమే కాకుండా, ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భిణీ స్త్రీల వివరాలు, ఓపి సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి లక్కీ దుర్గ భవాని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం, రోగులకు సరైన వసతులను కల్పించాలని, ఆరోగ్య కేంద్ర సిబ్బంది ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ,గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సూచించారని, అదేవిధంగా తోగూడెం పంచాయతీలో గల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలను డిఎంహెచ్ఓఎల్ భాస్కర్ నాయక్ చేశారని పినపాక ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి దుర్గ భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ఎల్ భాస్కర్ నాయక్ ,చైల్డ్ హెల్త్ అండ్ ఇమినేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బైరు ఆయాన్ రామ్ పుట్టినరోజు వేడుకలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.24)
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధి చౌదరిగూడ రుద్రా కన్వెన్షన్ హాల్ లో చౌదరిగూడ మాజీ సర్పంచ్ బైరు రామాదేవి రాములు గౌడ్ ముద్దుల మనవడు ఆయన్ రామ్ మొదటి పుట్టినరోజు వేడుకలను తల్లిదండ్రులు బైరు తేజశ్రీ – విగ్నేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగానిర్వహించడం జరిగింది.కుటుంబసభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా అంబరాన్నంటిన జన్మదిన వేడుకలు.ఈ కార్యక్రమంలో బైరు లక్ష్మణ్ గౌడ్ దంపతులు,బైరు వినోద్ గౌడ్,బైరు భాస్కర్ గౌడ్ దంపతులు,కుటుంబసభ్యులు అమ్మమ్మ,తాతయ్య,నానమ్మ,తాతయ్యలు ఆశీర్వదించడం జరిగింది.ముసి ముసి నవ్వుల బుడ్డోడు అయాన్ రాముకు కుటుంబసభ్యులులతో పాటు బంధువులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారి బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఆశీస్సులు తెలియపరిచారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

కంగ్టి గ్రామంలో ఊర పంది దాడిలో తీవ్రంగా గాయపడ్డ హలిగే లాలప్ప

- ఇట్టి విషయంపై మండలాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న కనీసం పట్టించుకోవడం లేదు
- ఈరోజు కంగ్టి తాసిల్దార్ గారికి పందుల నివారణ చర్యలు చేపట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24: వివరాల్లోకెళ్తే కంగ్టి గ్రామంలో మల విసర్జనకు చేస్తుండగా అటుగా ఒక్కసారి పందులు వచ్చి హలిగే లాలప్ప 70 సం"లు పైన దాడులు చేసి తీవ్రంగా గాయపరిచాయి. తీవ్ర గాయాల పాలైన ఆ వృద్ధుడు అరుపులు విన్న చుట్టుపక్కల జనాలు వచ్చి ఆ ఊర పందిని వెళ్లగొట్టగా ప్రాణాపాయం తప్పింది. తీవ్ర గాయాల పాలైన ఆ వృద్ధునికి స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కుక్కలు, పందుల నివారణ చర్యలు చేపట్టాలని గతంలో జిల్లా అధికారులకు మండల అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన కనీసం పట్టించుకోవడం లేదు. గ్రామ ప్రజలు బయటకు రావాలంటే తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇట్టి విషయంపై కంగ్టి పంచాయతీ కార్యదర్శి కి చెప్పగా పందులు కరిస్తే నేనేం చేయాలి. అని దురుసుగా మాట్లాడడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా మండల అధికారులు వెంటనే స్పందించి కుక్కలు, పందుల నివారణచర్యలుచేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు దాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజప్ప సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం జంపల్లి గ్రామంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్. ఈకార్యక్రమంలో గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితర స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

జన్నారం పట్టణ కేంద్రంలో ఫారెస్ట్అధికారులు అకస్మాత్తుగా తనిఖీ

పిల్లలను చైనా మాంజకు దూరంగా ఉంచండి:జన్నారం డి ఆర్ ఓ తిరుపతి

ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 24 జనసముద్రం న్యూస్
సంక్రాంతి పండగ ముందస్తు ఉన్న తరుణంలో చిన్న పిల్లలు గాలిపటాల తో ఆడాలని ఎంతో అత్యుత్సాహం చూపిస్తారు కానీ వారు ఏ మాంజాతో ఆడుకోవాలో పెద్దలే నిర్ణయించాలి,అని జన్నారం డిఆర్ఓ తిరుపతి అన్నారు ఈ సందర్భంగా వారు పట్టణంలోని కొన్ని షాపుల్లో చైనా మాంజా కోసం ప్రత్యేక బృందంతో వారు గాలింపు చర్యలు చేపట్టారు చైనా మాంజా ద్వారా ఎన్నో ప్రమాదాలు జరిగిన ఘటన మన కళ్ళ ముందే ఉన్నాయని వాటి ద్వారా మూగజీవాలకు రహదారి గుండా వెళ్లే ప్రయాణికులకు చాలా ప్రమాదకరంగా మారుతున్నాయని వారు పేర్కొన్నారు చైనా మాంజకొన్న అమ్మిన వారిపై తగు చర్యలు ఉంటాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ తిరుపతి తో పాటు ఎఫ్ బి ఓ శ్రీనివాస్ అటవీ అధికారులు పాల్గొన్నారు

రోమన్ క్యాథలిక్ చర్చ్ శంకుస్థాపన మహోత్సవం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 24 : మండలంపరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని మంగళవారం రోమన్ క్యాథలిక్ చర్చ్ వారు ఆధ్వర్యంలో నిర్మించే శంకుస్థాపన కార్యక్రమం. గ్రామములో ఉన్న కార్మెల్ మాత పుణ్యక్షేత్రంలో కార్మిల్ మాత కు పూలమాలవేసి, అనంతరం ఏర్పాటు చేసిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన సగిలి ప్రకాష్, బిషప్ తండ్రిచే అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. బిషప్ తండ్రి మాట్లాడుతూ... నా మందిరము సకల జాతులకు ప్రార్థన మందిరముగా ఉంటుందని, యేసు పలికిన మాటలను గుర్తు చేస్తూ, ప్రతి క్రైస్తవులు భక్తిశ్రద్ధలతోనే ప్రేమ అనురాగాలతోనే ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ఉన్నదానిలోని పేదలకు పంచాలని, ఈ క్రిస్మస్ పండుగ ప్రతి క్రైస్తవునికి కొత్త జీవితాన్ని వెలుగును నింపాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోవిచారణ గురువులు మలమటి ఏసురత్నం. బిషప్ సెక్రెటరీ టి, విజయ్. గురువులు, కన్య స్త్రీలు. గ్రామ పెద్దలు, కిలారు వెంకటేశ్వరరావు, రామకోటయ్య, పత్తి రాధాకృష్ణ, రమేష్, కిలారు మల్లికార్జున రావు, బిపి నాయక్, మర్రి రామారావు, ఇరుగు దేవస్వామి, ఇరుగు రాజు, కృష్ణ, నాగరాజు, రమేష్, శివకృష్ణ, కిరణ్, శాంతయ్య, ఏసు, సీతారాములు, శ్రీను, సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరి, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

-చివరిమడి వరకు సాగునీరు అందిస్తాము
-చొప్పదండి నియోజకవర్గంలోని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు
-నారాయణపూర్ రిజర్వాయర్ను నింపి యేసంగి పంటకు సాగునీరు అందజేస్తాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్): గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గానికి వరప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ దీని ద్వారా పంటలకు సాగునీరు అందుతుంది. నియోజకవర్గంలోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నాము. ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. నీయోజకవర్గ రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు పూర్తిస్థాయిలో ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తాం. ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాము అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు నియోజకవర్గ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ ఇఇ శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ రామిడి రాజిరెడ్డి రోమాల రమేష్, పడ్నాల రాజన్న దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు, బొడ్డు మహేష్, కరుణాకర్ మధు, పడితపల్లి కిషన్, ముద్దం నగేష్, వేముల అంజి, ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు, ప్రజా ప్రయోజనార్థం ఏర్పాటుచేసిన స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేయడం దారుణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం డిసెంబర్ 24 కే.పి.హెచ్.బి కాలని రమ్య గ్రౌండ్ వద్ద గత ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డ్ భూములలో ప్రజా ప్రయోజనార్థం 10 శాతం స్థలాన్ని దేవాలయాలు, విద్య సంస్థలు, పార్కు ఏర్పాటుకు కేటాయించాలి. అందులో భాగంగానే ప్రభుత్వం పాఠశాల కొరకు స్థలాన్ని సేకరించి పాఠశాల పనులు జరుగుతుంటే హౌసింగ్ బోర్డ్ అధికారులు ఆ స్థలంలో ఎలా హౌసింగ్ బోర్డులు పెట్టతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయాలి తప్ప అభివృద్ధికి ఆటంకాలు జరిగేలా చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ప్రజా ప్రయోజనార్థం భాగంగానే గత ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించాలని లేనిచో హౌసింగ్ బోర్డ్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, గోపి, లక్ష్మిరాజు, లతా, రాము, వెంకట్ రెడ్డి , తులసి రెడ్డి ,కచ్చిన్, తదితరులు పాల్గొన్నారు

డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు దోమల నివారణ చేపట్టిన ఎంటమాలజీ డిపార్ట్మెంట్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 24 సర్కిల్ కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో సర్కిల్ కుక్కట్ పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో ఎంట మలాజి సూపర్వైజర్ డి నరసింహులు మరియు సిబ్బందితో కలిసి దోమల నివారణలో భాగంగా ఎల్లమ్మ బండ కాలనీ లోని దత్తాత్రేయ కాలనీ మరియు ధరణి నగరిలోని పలు కాలనీల లోని ప్రతి ఇంటింటికి వెళ్లే ALO టీం బృందాలను సూపర్వైజర్ తనిఖీ చేయడం జరిగినది దోమల నివారణ కోసం అనగా దోమల (లార్వా) దోమ పిల్లలు దోమ గుడ్ల నివారణ కోసం తేమోపాస్ కెమికల్ ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్న సిమెంటు గోళాలు ప్లాస్టిక్ డ్రమ్ములలో వేయడం జరిగినది అదేవిధంగా కాలనీలోని పలు ఇండ్లలోని ఉన్నటువంటి నీటి నిల్వలను తనిఖీ చేయడం జరిగినది మన ఇంటి లోపట గాని ఇంటి బయట గాని ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు నీటి నిల్వల పై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలన్నారు దోమలు ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్నచోట గుడ్లు పెట్టి పెరిగి పెద్దవి అవుతాయి కావున వాటిని మనము వెంటనే అరికట్టాలన్నారు అన్నారు దోమ కాటు ద్వారా డెంగ్యూ ఫీవర్ మరియు మలేరియా చికెన్ గునియా, మెదడు వ్యాపు, బోదకాలు, మొదలగు వ్యాధులు వస్తాయి ప్రజలందరూ కూడా ఇంటింటిని తనిఖీచేసేఎంటమాలాజీసిబ్బందికిసహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

1.ఆల్విన్ కాలనీ ఫేస్ 1మరియు ఫేస్ లో రూ.42.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 24 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కాలనీలలో రూ.42 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 42 లక్షల రూపాయల తో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,ప్రజలకుట్రాఫిక్‌రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గాంధీ చెప్పడం జరిగినది.

పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తిచేసిప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియుశేరిలింగంపల్లినియోజకవర్గాన్నిఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గాంధీ పునరుద్ఘాటించారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :

మంజూరైన అభివృధి పనుల వివరాలు

1.ఆల్విన్ కాలనీ ఫేస్ 1మరియు ఫేస్ లో రూ.42.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు

పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 24 పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాల అధికారులుమరియునియోజకవర్గంలోని దుందిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులతో మౌళికవసతులకల్పనపైసమీక్షసమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇళ్లలో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలనుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మౌలిక వసతులను పూర్తిచేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుందిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణ చర్యలు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 24 :- మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ చంద్ర మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. తల్లి రెక్కల పురుగులు లేత మొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దె పురుగులుగా మారి, గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని గోకి తింటూ రంధ్రాలు చేస్తాయి. ఈ రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయి. మొక్కజొన్న పంటను యాసంగిలో నవంబర్ నెలలో విత్తుకుంటే మంచిది, ఆలస్యంగా విత్తుకుంటే పంటలో పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. అంతర పంట లేదా కంచె పంటగా నేపియర్ గడ్డిని వేసుకుంటే ఉధృతి తగ్గుతుంది. విత్తనం విత్తిన వారం రోజులకు ఎకరా పొలంలో 8-10 లింగాకర్షక బుట్టలు అమర్చి, పురుగు ఉధృతి గమనించాలి. వేపనూనె(1500 పిపిఎమ్) 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారీ చేస్తే తొలి దశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. అదే విధంగా పురుగు నివారణకు విషపు ఎర తయారీకి 10 కిలోల తవుడుకు 2 కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియబెట్టి, ఉదయం వేళ 500 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 300 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి ఉండలుగా చేసి పొలంలో చల్లాలి. తొలి దశలో పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 20% ఇ.సి. 2.5 మి.లీ/ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి 80 గ్రా. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. విత్తనం విత్తిన 40-45 రోజుల దశలో స్పైనోసాడ్ 45% ఎస్.సి. 60 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం కనబరస్తున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్.

కలెక్టర్ కు ఆర్.టి.ఐ అంటే అంత అలుసా... ?



జనసముద్రం న్యూస్

జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 24 డిసెంబర్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి మేడం కోరిన ఆర్.టి.ఐ. సమాచారము ఇవ్వడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా పరిగణనలోకి తీసికొని శాఖా పరమైన చర్యలు గైకొనాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రత్యేక ప్రకటన లో ఆరోపించారు.

ఈ విషయములో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సి.ఎస్) శాంతకుమారి మేడం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు.

డీఈవో-కరీంనగర్ సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావుకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు, పుట్టిన తేదీ, సర్వీస్ బుక్ (సేవా పుస్తకం), వేతన వివరాలు,ఆదాయపు పన్ను(ఐ.టి) చెల్లింపులు, డీఈవో-ఆఫీస్ కు మంజూరు కాబడిన నిధులు, తీర్మానాలు, యుసీ లు, ఆర్.టి.ఐ ద్వారా కోరితే తీవ్ర అణచి వేతకు గురి చేయడం విశేషం.

డీఈవో-కరీంనగర్ జనార్ధన్ రావు కు అండగా ఉండడం గమనార్హం.

నాలుగు సంవత్సరములు కరీంనగర్ జిల్లాలోనే డీఈవో గా సి.హెచ్.వి.ఎస్ జనార్ధన్ రావు బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో "డీఈవో ఆఫీస్- ఫండ్స్" (లెక్కలు) బహిర్గతం చేయడం లేదు. హైకోర్టు దాకా వెళ్లితే తప్ప కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి మేడంపని చేయడం లేదని వాపోయారు.రాష్ట్రప్రభుత్వం (సి.ఎస్.శాంతకుమారి) ,ఆర్.టి.ఐ.కమీషన్,యస్.సి,యస్.టీకమీషన్,విద్యా శాఖ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి కోరిన ఆర్.టి.ఐ సమాచారం ఇప్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య "డిమాండ్" చేశారు.

యువతకు క్రీడలు ఎంతో ఉల్లాసా నిస్తాయి

- యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం, డిసెంబర్ 24 (జనసముద్రం న్యూస్): క్రీడలు శారీరక దారుడ్యా నికి.. మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని దోహదం' చేస్తాయ ని బి ఆర్ ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు సంతోష్ రావు అన్నారు . మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలో సోమవారం నిర్వహించిన సీజన్ వన్ వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాలలో యువత సెల్ ఫోన్ వ్యసనానికి అలవాటు పడి సోమరిపోతులుగా తయారవుతున్నారని ప్రతిరోజు క్రీడలు ఆడటం వల్ల యువత దుర్వేసనాల బారిన పడకుండా ఉంటారన్నారు ఈ సందర్భంగా టోర్నమెంట్లో విజేతలు గా నిలిచిన వేణు టీం, కు పదివేల నగదు తో పాటు మెమొంటోలు అందజేశారు. రన్నర్ టీంకు 5000 నగదు మెమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సంతోష్, యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రవీందర్, మాజీ సర్పంచులు యాదయ్య, యాద గౌడ్, నెల్లి కిష్టయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు సిద్ధిరాములు, ఏడుపాయల ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్, నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ 70 వ సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు బోనకల్ క్రీడాకారిణి

బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 24

మండలంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ నందు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చదువుతున్న కె మధులత ఈనెల 26 నుంచి 29 వరకు మహారాష్ట్ర స్టేట్ నాగపూర్ నందు జరిగే 70వ సీనియర్ మహిళ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపీక కావటం జరిగింది. ఏ ఎస్ ఆర్ నగర్ హైదరాబాదు నందు రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ శిబిరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన కే మధులత జట్టులో స్థానం పొందినది. ఎడమ చేతితో ఆడగలిగిన అరుదైన కీరాకారిణి ఎఫెన్స్, డిఫెన్స్ విభాగంలో మంచి నైపుణ్యం గల క్రీడాకారిణి. గతంలో ఈమె సబ్ జూనియర్, సీనియర్ విభాగాలలో పలుమార్లు రాష్ట్ర మరియు జాతీయ క్రీడల్లో పాల్గొన్నది. ఇదే క్రమంలో ఈమె ఎంపిక పట్ల టిఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బోనకల్ అధ్యాపక బృందం పి ఈ టి సంధ్యారాణి మరియు ప్రిన్సిపాల్ పద్మావతి ప్రోత్సాహం ఎంతగానో ఉన్నది. ఈమె ఇంతగా తయారు కావడానికి కారణం అమరేసి లింగయ్య శిక్షణ. శిక్షణతో పాటు విద్య క్రీడల్లో రాణిస్తున్న కె మధులత ను జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాస్ రావు, అధ్యక్షులు వి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు టి రామచంద్ర రాజు మరియు పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలుకు ఎంపికైన పొన్న వైష్ణవి

జనగామ జిల్లా (డిసెంబర్.24) జనసముద్రం న్యూస్

స్టేషన్ ఘనపూర్ ఈ నెల 26వ తేదినుండి 29 వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన పొన్న వైష్ణవి పాల్గొననుంది.బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వీవీ రమణ తెలిపారు.పొన్న వైష్ణవి ఖాజీపేట లోని మెలుగా పాఠశాలలో పదవ తరగతి చదుతుంది.బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 24: గౌతమ్ నగర్ డివిజన్ ను చెందిన వసుంధర, బాల నరసింహులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య చికిత్స నిమిత్తం దరఖాస్తు చేసుకోగా మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని వసుంధర కు ఇరవై ఒక్క వెయ్యి ఐదు వందల రూపాయలు (21,500),బాల నర్సింహులు కు ముప్పై ఎనిమిది వేల రూపాయల (38,000) చెక్కులను బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయం లో మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం తో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి 'శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో' మంగళవారం రోజున ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జి.ముకుంద రెడ్డి జిల్లా సిపిఎం సెక్రటరీ, సభ్యులు శ్రీనివాస్ సిఐటీయు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రిస్మస్ ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు ఇన్చార్జ్ మేడి శెంబయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాసాయిపేట లో హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన

ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 24 జన సముద్రం న్యూస్

నియోజకవర్గంలోని కడెం మండలంలో నీ మాసాయిపేట గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన ఉత్సవాలుఅంగరంగవైభవంగా జరుగుతున్నాయి.

భక్తులు ప్రజలు అత్యధికంగా వచ్చి ఉత్సవాలలో పాల్గొంటూ తమమొక్కులు తీర్చుకుంటున్నారు

ఈ కార్యక్రమాలలో భక్తులు ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొంటూ ఉన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram